

## శ్రీ పూడిపెద్ది వెంకటరమణయ్య

నోరు మంచిదయితే ఊరు మంచిది; తల్లీ తోడూ అయినా తగిన పొగడ్తా, హెచ్చరికా అన్నీ ఉంటేనే గాని పనిచేయరు. అందులోనూ దూరపువాళ్ళు మనకు పనికి రావాలంటే కాస్త మంచిమాటలాడాలి. సుశీల పుట్టింటికి వెళ్ళడం తప్పనిసరి అయింది. నెల్లాళ్లాయనే నొక్కడినే ఇంట్లో అధ్వర్యం. చేతుల కాల్చుకొని దేవులాడుతున్నాను. ఎవ్వరూ కనబడలేదు సోలెడు బియ్యం ఉడికించి పెట్టేవాళ్ళు. ఇంటికి కచేరీనుండి రావడమంటే పూర్వము ముందుకెంత దూకేవాడనో ఇప్పుడు అడుగులంత వెనుక పడుతున్నాయి. జీవయాత్ర గూనిచాకలి ప్రయాణం అవుతూంది. దీపాలవేళ అవుతూంది. అత్తవారింటికి వెళ్ళే క్రొత్త పడుచులాగు, - విధా, కర్మమా! - అని విసుక్కుంటూ ఇల్లుచేరేను. ఎవరో మావీధి అరుగుమీద కూర్చున్నట్టుంది. ఎవరా? అని నిదానించి చూచేను - మా మేనమామ కొడుకు రామేశంలాగు పోలిక తగిలింది. వాడెలావస్తాడు? ఎందుకువస్తాడు? మొన్ననే వాడికి క్రొత్తగా ఉద్యో[illegible] అయింది. పాపం మా రా[illegible]ం అమాయకుడే 'నువ్వా' అంటే ప్రాణమయినా యిస్తా[illegible] - ఒళ్లు దాచుకోడు - అయితే బుజ్జికాళ్ళీ - [illegible]వరకు పని జౌచిత్యమెరగని ప్రయాసమూ. ముస్తాబుమాత్రం నీటుగా చేస్తాడు. ఆరేళ్ల క్రిందట [illegible]న్న 'మైపుమిషీ[illegible]' నిన్న కొన్నట్టుంచుతాడు; మాయనీయడు, కగ్గనీయడు తన బట్టలు నలగనీయడు. జుట్టు చెదరనీయడు - మనస్సులోనే మా రామేశాన్ని తలచు[illegible]ంటూ ఇంటి మెట్లెక్కేసరికి కన్నులయెదట వాడిమూర్తి సా[illegible]రించింది.

చిరునవ్వు మొగంతో 'బావా' అని నన్ను పలకరించేడు - నిజంగా రామేశమే - అంత పొడువుగా [illegible]న్నాడా ఆరుగు చివరను.

"ఏమోయ్ బావా! ఏం ఇలా వచ్చేవావు? అటుందేమో నీకు?" అన్నాను. "అయిందిగాని 'కంపల్సరీ' గా '[illegible]రిటైర్డు' చేసేశారు - 'సర్వీసు రిజమ్ము' పండిపోయి" అని పకపకా నవ్వేడు. - "దానికేంగాని

బావా, ఏం జరిగిందో చెప్పు - నౌఖరీ ఉందా లేదా?" అన్నాను.

రా:—లేదు - నౌఖరీమాటకేం; పోయిందన్న విచారం వాకబ్బే లేదుగాని ఆ దొరముండాకొడుకు పట్టికొండవాడోయ్ - వాడికి టైపేమిటో తెలిసినట్టు లేదు - మళ్ళా గవర్నర్లకీ వాళ్ళకీ ఉత్తరాలు రాస్తూ ఉంటాడు - కొందరికి చక్కగా పనిచేయడం తెలీదు - సరిగదా, అలాగు పనిపాట్లు చేసేవాళ్ళను చూచి మెచ్చుకోలేరు - అందం, ఇమ్ము, ఇమిడికా సర్దుబాటూ ఇవేమీ తెలియవు. ఎవరికేనా, బావా! అవన్నీ పుట్టుకతో రావాలి గాని చెప్పితే రావు - ఇంతకీ గాడిదకి గంధపుచెక్కల వాసన తెలుస్తుందా? వాడో గాడిదలాటి వాడు - ముందుకు వస్తే కరుస్తాడు వెనుకకు వెళితే తంతాడు- నేను నౌఖరీచేసిన మూణ్ణాళ్ళ మధ్యాహ్నంలో మూడు పూలు పూసి ఆరు కాయలు కాసింది నా ఉద్యోగం -" నేను వీధితలుపు వేసి వాడి మాటలు వింటూ ఇంట్లోకివెళ్ళి - నా పడక గదిలో ప్రవేశించేను.

నేను కచేరీ పంచవిప్పి గామంచా కట్టుకుని ఆ పంచ అలాగే అక్కడ వాల్చివున్న పట్టెమంచంమీద పడేశాను. రామేశ మా పంచతీసి చక్కగా పింజలు పెట్టి చిలక కొయ్యకు పెట్టేడు - నేను వానిముఖంచూచి సార్థకంగా నవ్వేను. వాడూ నవ్వి "బావా ఏమిటా గామంచా కట్టుకోడం చింకిరి బింకిరి కుచ్చెళ్ళూ వంకరటింకర కచ్చ మడుపునూ - గంధం పూసినట్టుండాలి గామంచా కట్టుకుంటేను - అర్ధ్రిపుగులాటి అంచు అందమంతా చెడిపోవు; "ఇలా కట్టుకోవాల"ని ప్రేమగా నా గామంచా కట్టు సవరించేడు - నాకు కితకితలు వేసి నవ్వాను. వాణ్ణి వారించి "బావా - దానికేంగాని అంత కష్టపడి సంపాదించిన నౌఖరీ ఆరు పూటలలో ఏలాగు పోగొట్టుకున్నావో చెప్పు" అన్నాను - "అబ్బే నా తప్పేమీ లేదుబావా? వాడో అడివిమనిషి - చెవిటివాని ముందు శంఖూదితే 'అది కొరకడం నీతరమా! నీ అబ్బ తరమా! అన్నాడట' అలాటివాడు వాడు!

"ఏమిటి జరిగిందో చెబుదూ! తరువాత సామెతలన్నీ చెప్పుకోవచ్చును."

నేను మంచంమీద కూలబడ్డాను - రామేశం నా ప్రక్కను కూర్చున్నాడు.

"ఏమీ లేదుబావా! క్రిందటి సోమవారంనాడు కచేరీకి మామూలుగా వెళ్ళేను "మెషీన్‌క్లీను" చేసుకొని చేతులు కడుక్కొని టైపుపెట్టె దగ్గర ఎత్తుబల్లమీదను సిద్ధంగా కూర్చున్నాను. దొరగారి శలవవుతూందని దలాయతు వచ్చి చెప్పేడు - నేను కోటు బొత్తాములు సరిచూసుకొని పాగా సరిగా సర్దుకొని దొర 'ప్రైవేటు రూము'లోకి వెళ్ళేను. సలామందుకున్నాడు. దగ్గరారమ్మని నాచేతిలో తాను వ్రాసిన ఉత్తరం ఒకటిపెట్టి 'ఇది గవర్నరుకు వెళ్ళే ఉత్తరం చాలా బాగా టైపుచెయ్యాలి' అన్నాడు. అలాగే అని ఆ ఉత్తరం పట్టుకొని వెళ్ళి బల్లమీద కూర్చొని ఆలోచించేను. ఏ విధంగా దానిని అందంగా టైపుచేయడం అని - మెషీన్‌లో మంచి గోవాకాగితం అరటావు ఇమిడ్చేను - తెల్లగా మీ గడపటం లాగుంది అది. రిస్టువాచీ చూసుకున్నాను - పదకొండున్నర అయింది. టైపుచేయడం ప్రారంభించేను. ఒంటి గంటన్నరకీ టపా తీసేస్తారు - అధమం ఒంటిగంటకేనా తయారు చెయ్యాలి అనుకుని దానికితగ్గ స్పీడు ఎడ్జస్టు చేసుకుని పని ప్రారంభించేను.

నేను:—అంత ఉత్తరమేమిటోయ్

రా:—అబ్బే ఉత్తరం నాలుగు పంక్తులోయ్ దానిలో ఏముంది? అయితే అది గవర్నరుకెళ్ళే ఉత్తరంగదా? తొందరపడి టైపు చేసేస్తే ఎలాగు - దానికి తగిన ముస్తాబంతా ఉండొద్దూ! గవర్నరా ఉత్తరం చూస్తే డంగయిపోయి మనలను రమ్మని "ఏడీ కాంగు"ను పంపాలి.

నేను:—చీకటికి చీరా రవికా కడతావటోయ్

రా:—బాగుంది నువ్వు చెప్పిన మాటలు! గుడ్డదు చేలో బడ్డట్టలా కొట్టుకొని వెళిపోవడ మేనటోయ్ - పనివానితనం ఎప్పుడు చూపడం - ఏలా? ఆ ఉత్తరం గవర్నరుకు వెళ్ళింది కాదుగాని, వెళితే నే నిపాటికి మద్రాసులో గవర్నమెంటు హవాలులో ఉండి ఉండనోయ్.

నేను:—ఛలే తరవాత ఏమయిందో చెప్పు.

టపాలువేళ మించిపోతుంది, వేగంగా ఉత్తరం తీసుకు రమ్మని దొర కబురు పంపేడు. బంట్రోతుమీద బంట్రోతుని పది పదిసారులయినా పంపేడు - అక్కడి కా ఉత్తరం సంపూర్తిచేసి మంచి ఉల్లిపొర కాగితం మడతలో దానిని పొదుపుగా పెట్టి నా జేబురుమాలు వ్రేళ్లకు చుట్టుకొని ఆ వ్రేళ్లతో దాన్ని పట్టుకొని వెళ్లి పొదుపుగా దొరగారి బల్లమీద ఉంచేను.

దొర దానివైపు చూచి నా ముఖం చూచేడు - మెచ్చుకుంటున్నాడనుకున్నాను - లేదు కొర కొరా నన్నుచూచి 'ఏమిటిది?' అన్నాడు. "గవర్నరుగారి ఉత్తరం. దాని పనివానితనం చిత్తగించండి" అన్నాను గర్వంగా.

పై ఉల్లిపొర కాగితం తీసిచూచేడు. వాని మొగ మెఱ్ఱగా కందగడ్డలాగయింది.

"ఓరి దౌర్భాగ్యుడా? మొద్దా! తెలివితక్కువ పెద్దమ్మా! నీకు నౌఖరీ ఎవడిచ్చేడురా?" అంటూ బల్లమీదనున్న మిలిటరీ కేను చేతపుచ్చుకొని కుర్చీలోనుండి దభీమని జోడు చప్పుడుతో లేచి నామీదపడబోతున్నాడు- నేను మేల్కొని కొడతాడని భయపడి పరుగుపెట్టేను. నావెంట దొర చాలాదూరం పరుగెత్తేడు. త్రోవలో మా చెల్లెలిగారిల్లున్నది కాదూ, అందులో దూరిపోయి వీధి తలుపు వేసేసేను - వాళ్లవి కోతివికారాలోయ్ బావా?

నేను:—ఏమిటి శైపుచేసేవు?

రా:—గవర్నరు ఉత్తరమే - స్పెల్లింగు మిస్టేకులు లేవు - టచ్ - అంతటా యూనిఫారంగానే ఉంది. ఇంకో విశేషం చూసేవా, చుట్టూ మంచిలత కొట్టేను. అంచున - మీదివైపు మకరతోరణం కొట్టేను - రెండు పెడలా రెండు స్ఫుటమయిన స్వస్తికాలు కొట్టేను - ఉత్తరం సంగతులు తగిన 'display' లో కొట్టి క్రిందను అష్టదళపద్మం కొట్టేను.

ఇంకా మరికొన్ని చిత్రాలు వెయ్యాలనుకుంటూ ఉంటే దొర తొందరపెట్టేశాడు,

ఆ వికారపు దొరకు నచ్చిందికాదు గాని ఎంత [illegible] చూపించేను - పనివానితనం ఆ కొండవాడికేం [illegible]దోయ్ బావా?

నేను విరగబడి నవ్వేను - 'అదేమిటోయ్ ఆ వికారం!' అన్నాను

రా:—వికారమా? "లవ్ లెటర్సు", పుష్పాలాగు మడుస్తారు అది వికారంకాదూ - శుభలేఖలు [illegible] కాగితాలమీద అచ్చువేయిస్తారు అది వికారంకాదూ! పెద్దవాళ్లకువ్రాసే ఉత్తరానికిమాత్రం ఆపాటి పనివాడితనం చూపిస్తే తప్పా? పోనిస్తూ బావా! ఆ దొర వట్టి విరసుడోయ్ - పీచురేగిన పంట్లాం కాళ్ళూ వాడూను -

తరవా తేమయింది.

రా:—నా మిషను ఆఫీసులో ఉండిపోయింది - 500 రూపాయీల మిషను. అది యెలాగు వస్తుందిరా అని బెంగపెట్టుకుంటూ ఇంటిదగ్గిర కూర్చున్నాను - కచ్చేరీ బంట్రోతు మా గుమ్మంలో కనబడ్డాడు. వానిని చూచి నా గుండె జారిపోయింది. అన్నా నన్ను జైలులో [illegible]స్తాడు కాబోలు ఈ దొర అని చాల భయపడి ఎందుకుగా ఎందుకు వచ్చేవని ఆ బంట్రోతును ప్రశ్నించేను - "బాబూ- మీ టైపుమిషనూ, మీరు పనిచేసిన నాలుగు రోజుల జీతమూ ఆర్డరూ, మీకు దొరగారు పంపించేరు - దీనిమీద సంతకంపెట్టి అవి తీసుకోండన్నాడు.

వాడి ఆర్డరేమిటో చదివేను - నేటినుండి నీ నౌఖరీ మాకు అక్కరలేదని దానిమీద ఉంది. బ్రతుకుజీవుడా [illegible] అవూళ్ళో ఉంటే దొర ఏంచేసిపోతాడో అని [illegible] రాళ్లు ఖర్చు పెట్టుకొని ఇక్కడకు వచ్చేశాను బావా [illegible] నానౌఖరీ చరిత్ర.

నా కెంతో నవ్వు వస్తూంది. పైకి నవ్వితే వాడు చిన్నపుచ్చుకుంటాడని లోపల లోపల గుటకలువేస్తూ "అంద రకూ అందం తెలీదోయ్ బావా అన్నాను."

రా:—నాకుమాత్రం చికాకేసు సుమా! తిర్నా [illegible] లేనిచోట నిలబడలేను, సరిగదా కనువిప్పి ఆ [illegible]

చూడలేను - ఇంతకూ ఆ నేర్పరితనం నాలోనున్నప్పుడు - నేనా పరిసరాలు తీర్చి దిద్దుతే తప్పేమి?

నేను:—ఏమీలేదు - నీటుగా ఉండడం నాగరికతకు ముఖ్యలక్షణం బావా!

* * *

మాయిల్లు అద్దంలాగు దిద్దేడు - ఇల్లువిడిచి ఆవలకు వెళ్లడం అంటే నా కదోలాగుండేది. ఏ ఆడుదంత తీరుస్తుంది? అందులోనూ మా ఆవిడ తిండికి తిమ్మరాజు పనికి పోతరాజూను. చీపర పాపరగా ఉండేది మాయిల్లెప్పుడూను - ఇప్పుడది చిత్రించిన పటంలాగుంది.

“భేష్ బావా! ఇల్లు మహా అందంగా అలంకరించేవోయి. ఇంత నీటుగా రాజనగరులుకూడా ఉండవు -” అని మెచ్చుకున్నాను.

రుచి ఎలాగున్నా శుభ్రంగా వండి రెండుపూటలా పూవుపూచినట్టు మొక్క మొలిచినట్టు వడ్డన చేస్తున్నాడు - నేను వానికిచ్చే మెప్పువాక్యాలకు హద్దులేదు.

మా కచేరీ సిరస్తదారింట్లో పెండ్లి. అతని కొక్కతే కూతురు - దివానుగారి కుమారుడి కిస్తున్నాడు - ఎంతో వైభవంగా పెళ్లిచేస్తున్నాడు. అందరితోపాటు నాకు కూడా శుభలేఖ స్వంతంగా “సకుటుంబం”గా పెండ్లికి రవాలని పిలుస్తూ - ఇచ్చేడు మా సిరస్తదారు. ఆ శుభలేఖ మా బావ, కామేశానికి చూపించేను - “బావా! మనమిద్దరమూ కలసి కుటుంబమన్నమాటే; నువ్వే ఆడుదానివై వుంటే నేను నిన్ను పెండ్లాడిఉండును కదూ?” అన్నాను నవ్వుతూ!

ఆ అయిదురోజులూ వంటబాధ తప్పిపోతుంది, అదేచాలు - ననుకున్నాడు. కాబోలు - సరేనని తాను కూడా నాతో వాళ్లింటికి భోజనానికి రావడానికి ఒప్పుకొన్నాడు.

ఆరాత్రి లగ్నం - నేను మా బావాకూడా తగినట్టు ముస్తాబులయ్యేం - నాకు కాలరు పైదగ్గరనుండీ మా బావే వేసేడు - కోటు బొత్తాములుకూడా బావే పెట్టేడు - పంచకట్టు తీర్పుచెప్పవద్దూ - సేలం ఖండువా మడతలు పూరేకులలాగు తీర్చినా మెడలో వేసేడు - తాను పంచాలాల్చీ కట్టుకున్నాడు - రెండూ అతి అందంగా తీర్చుకున్నాడు - పైమీద జామారు వాణీవల్లెవాటు వేసుకున్నాడు - అది కదలకుండా, నలగకుండా నా ప్రక్కనే నడుస్తున్నాడు - వాడిలాగే నేనూ అతి జాగ్రతగా అడుగులుపెట్టడం నేర్చుకుంటున్నాను. పెళ్లివారింటికి వెళ్లేం. అక్కడ ఎగుడు దిగుడుగా కొమ్మలు వేలాడుతూన్న తోరణం చూచేడు. “అబ్బే!” అని మాబావ అసహ్యించుకున్నాడు.

“ఏమిట” న్నాను నేను - “తోరణం ఇలాగుండాలి అని కొంతసేపు అక్కడ ఆగి వచ్చి పోయేవాళ్లకు త్రోవ యిస్తూ అతి అందంగా అమర్చేడు తోరణం ‘భేష్’ అని ఆకూర్పుచూచి నేను మెచ్చుకున్నాను. ఆ సందడిలో ‘మా బావ’ నేర్పుగమనించే వాళ్లెవరు? - లోపలకు పోయాం.

అక్కడ పరచిన జంబుకానా ముడతలు తీర్చి సదును చేసి కూర్చున్నాం. మా ముందర పళ్లెంతో ఆకులూ చెక్కలూ, పన్నీరూ, గంధం, అత్తర్లు అన్నీ ఉంచేరు-మా బావ అవిచూచి అసహ్యించుకున్నాడు - గుండ్రని పలచని ఉప్పుచెక్కలన్నీ కొత్తానాకట్టడం ఆకృతిలో ఆ పళ్లెం నడుమ పేర్చేడు - ఆకులన్నీ దానిచుట్టూ పూరేకులలాగు పేర్చేడు - గంధపుగిన్నె అంచులనూ వెలపలనూ పడ్డ గంధమంతా తుడిచేడు - వాని కదేపని - ఆ పేర్చడంచూచి ‘భేష్’ అని అక్కడి క్రొత్తవాళ్లిద్దరు ముగ్గురు మెచ్చుకున్నట్టు మాబావచూచేడు - విన్నాడు - ఇతనిని వింతగా చూచేరాయిద్దరు ముగురూను - అతనికి చేయిఊరుకోలేదు -

ఎవరి మీదనూ పెద్ద జలతారువాణీ చూచేడు - అది మెల్లగా మడతలుతీర్చి వాడికిచూపి ‘ఇలాగుండాలి ఉండదా’ అన్నాడు - థాంక్యూ అన్నాడు ఆ పెద్దమనిషి -

ఇంతలో అందరూలేచి నిలబడ్డారు- మేమూ నిలబడ్డాం. పెండ్లికొడుకూ పెండ్లికూతురూ తలంబ్రాలు పోసుకుంటున్నారు - ఆడపెళ్లివారి తరఫున కొందరూ, మగపెండ్లివారి తరఫున కొందరూ గోలగా ఆవధూవరులను హెచ్చరిస్తు

న్నారు 'పొయ్యి' అంటే 'పొయ్యి' అని. ఆ వింతిచూడడాని కందరూ ఆడా మొగా, కలగలుపుగా ఒకరిమీద కొకరు వంగి అనూత్న దంపతులను చూస్తున్నారు.

పడపడా ఒకయువతి కంఠంయెత్తి కోపంగా తిడుతూంది ఎవరినో-ఒక మొగకంఠం ఆకఠంతో మేళగింపయింది. ఇద్దరు ముగ్గురూ, ముగ్గురు, నలుగు రయినారు-దొమ్మి యేర్పడింది. దుభీ దభీమని రెండుదెబ్బలు పడ్డచప్పు డయింది. అటు చూ·చేను.



ఆ మూకలోనుండి మెల్లగా తప్పించుకొని చెంపచేత్తో తడుముకుంటూ ఆగకుండా కన్నీళ్లు క్రమ్ముతున్న కళ్ళతో జాలిగా మా బావ వస్తున్నాడు.

ఎవరో వెనుకనుంచి వాని తుంటిమీద తన్నేరు.. అది చూచి నేను భయపడ్డాను. వీళ్ళమొయ్యా నాకు కోపం వచ్చింది. వాళ్ళు పెళ్లిపెద్దలలో వాళ్ళే. వాళ్ళనేమేనా అంటే మాసిరస్తదారుకు కోపం వస్తుంది-నా నౌఖరీకి భంగం వస్తుంది - అందుకోసం మాటాడకుండా మా బావను వెంట బెట్టుకొని వెళ్ళిపోయాను.


త్రోవలో కూడా, ఏమిటి సంగతని వాడి నడుగ లేదు - గోడలకు చెవులున్నాయి - కోపంచేత నేనుమాట మిగిలితే అది ఎవరేనా సిరస్తాదారుతో చెబుతా రన్నోనని గుపుచప్పుగా ఊరుకొని యింటిలోకి పోయి - తలుపు గడియవేసుకొని - "ఏంబావా! ఏం జరిగిందన్నాను."

"అబ్బే! ఏమీలేదు బావా, ఆ మూకలో నేనూ నిలబడ్డాను - నాచేతికి భుజంతగులుతూ ఒక ఆడుది నిలబడ్డాది - నాప్రక్కను. ఆ గాసులైటు వెలుగులో ఆమె పైట తళుక్కున మెరిసింది - అటువైపుచూచేను - అది పైట మైజారు - చాలా అందమయిన పనివాడితనం చూపించేడా జరీపనిలో. కాని ఆమెపైట చాలా అసహ్యంగా వేసుకోడం వల్ల ఆ లతలూ పూలూ మహాబీభత్సంగా త్రుంచి పడేసినట్టు కనబడ్డాది. ఆ మడతలు లతలు కనబడేటట్టు సవరించేను. కొంతసేపు వూరుకుంది ఆమె. నేను అదేపనిగా ఆపైట చెంగు సర్దడం మొదలెట్టేను. ఆమె నాముఖంచూచి కేకపెట్టి తిట్టింది - ఆమె పెనిమిటి కాబోలు అతడువచ్చి ముందూ వెనుకా కనుక్కోకుండా ఏమిటని నన్నుగాని ఆమెను గాని అడగకుండా నన్ను ఛడేల్మని లెంపకాయ కొట్టేడు. చూడు, గూబ ఎలాగు వాచిపోయిందో.

నాకు కన్నీరు వచ్చింది.

గబగబా పొయ్యి మంటపెట్టి నీళ్ళుకాచి వానిగూబ కావిరిపెడుతూ, 'బావా? ఆడాళ్ళని ముట్టుకో వచ్చునా?' అన్నాను మెల్లగా.

బావ:—తప్పేగాని నేను అలా చెయ్యాలనుకోలేదు - అలవాటు చొప్పున చెయ్యి అలా వెళిపోయింది. దానికి నేనేం చేసేది?




## ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| ఒకసారికి 1 పుటకు | రూ. | 30—0—0 |
| ,, ½ ,, | రూ. | 15—0—0 |
| ,, ¼ ,, | రూ. | 7—8—0 |
| సం॥ చందా | రూ. | 1—0—0 |
| విడి ప్రతి | అణాలు | 0—2—0 |

వివరములకు:—

"వినోదిని" కార్యాలయము
1/10, స్ప్రింగర్ వీధి,
జి. టి. మద్రాసు





డాక్టర్. ఎమ్. ఎస్. కిని

(దంత వైద్యులు)
288, ఎస్ప్లనేడ్, మద్రాసు
[కార్పరేషన్ పండ్ల మార్కెట్టు యెదుట.]

ఎట్టి విధమైనపల్లు నొప్పులను పూర్తిగా పరీక్షించబడును. బాధకలుగకుండ పల్లును శుద్ధము చేయుటలోను, పల్లు కట్టుటలోను ప్రఖ్యాతి చెందినవారము. చార్జి చాల తక్కువ. ఒకతూరి పరీక్షచేసిన తెలుసును. ప్రతి దినము వుదయం 9_12 వరకు, సాయంత్రము 3—5_30 వరకును, ఆదివారము వుదయం 9_12 వరకు వైద్యశాల తెరచియుండును.



శ్రీ పూడిపెద్ది వెంకటరమణయ్య

II

"బావా! నా కన్నీ తెలుసునుగాని ఆ సంగీతం ఏమిటో నాకు తెలిసిందికాదు. పాట పాడితే దాట్లో ముక్కలు కొన్ని అర్థమవుతాయి. అంతే. రాగం ఏమిటో ఏదో మొజ్జు లాగుంటుంది. దానిసంగతి నీకు కాస్త తెలిస్తే నాకు బోధపరుచూ చూస్తాను"

'రాగం ఎవరైనా పాడుతూన్నప్పుడు విన్నావా?'

'అంతకుముం దెప్పుడూ నేను వినలేదుగాని ఆవేళ మా ఊళ్ళో ఎవడో దాసరి పదం పాడుతున్నాడు, చెట్టుక్రింద నిలబడి చెవి మూతపెట్టుకొని - చెంపపై కెత్తి. అంతకుముందు బంగారంలాగంటున్నాడు పాటముక్కలు అన్నీనీ - మంచి కథ పట్టు - శ్రీరామ ముద్రిక ఆంజనేయుడు పట్టుకొని సీతకు చూపుతున్న సమయంలో పళ్ళు విప్పి గడ్డం ముందుకుచాచి కనుబొమ్మలు సాగించి, కళ్ళు వెళ్ళబెట్టి కంఠనాళాలు బిగించి నాభిదగ్గరనుంచీ శబ్దించి చెవి మూతపెట్టుకొని చెంప పైకెత్తి నిలువల్లా వణుకుతూ మొజ్జో మని ఒకమాటు అర్చి ఆ గుక్క మరి మళ్ళింపలేక పోయాడు. మొగం కందగడ్డలాగు ఎఱ్ఱబడిపోయింది. నొసట చెమట చిదపలు, చిదపలుగా చెక్కులవేపు జారుతూంది. నున్నగా దువ్వుకున్న జుట్టు గేరా చెమటతో తడిసిపోయి బరువుగా మెడమీద ఎడ ఎడంగా పాయలు వ్రేలాడుతున్నాయి. బుఱ్ఱవణకులో గుక్క మరలించలేక పోయాడు - అందరూ అతణ్ణిచూచి ఆనందించడం మొదలెట్టేరు; బావా, నమ్ము నామాట. నాకు ఒళ్ళు వణుకు వచ్చింది. కంటనీరు క్రమ్మింది - ఆ వ్యక్తిని చూడలేక పోయాను - అతి బీభత్సంగా కనిపించింది వాడి అవస్థ. వాడికేమీ సాయంచేయలేకపోయాను గదా అని చాలా నొచ్చుకుని కన్నులొత్తుకుంటూ ఇంటికి మరలేను. నాటి నుంచీ నేటివరకూ ఆ ఊసూ ఆ జోలీ నాకొద్దు - ఎవడేనా పాడుతున్నాడంటే మరా త్రోవను వెళ్ళను. అలాటి సంగీతం సుఖం ఇస్తుందంటే ఎలానమ్మడం బావా? ఒకడు హింసపడి శరీరనాళాలు త్రెంచుకుంటూ కంఠం చించుకుంటే ఆనందించడమా? కోడిపిల్ల కొట్టుకుంటూ ఉంటే చూచి ఓర్చుకోలేంగదా! అలాటిది - చెట్టంత మనిషి సంపూర్ణ విగ్రహం కంచాల్లాగ కళ్లు తెరచుకొని చూస్తూ అలా కొట్లాడి పోతూఉంటే బాగుందంటే బాగుందని

మనం ఆనందించడం కంటె అనాగరికత మరొకటి ఉందా? ఇది కళా! ఇంతా బాధపడి వాడుచేసిందేమిటి? ఊఁ ఓఁ మని ఆకాశంవంక చూస్తూ అరచేడు. వెన్నెల రాత్రులలో కుక్కలాకాశంవంక ముట్టెపెత్తి ఊఁ ఓఁ మని అరుస్తాయి - ఆ అరుపుకూడా సుఖం ఇస్తుందా?

నేను:—బావా, గానం చెవి కింపయింది. అక్కడ నాదమే ప్రధానం. ఆ నాదంవల్ల శ్రోతల శరీరాలలో వింత సంచలనం కలిగి అనుభవనీయమయిన ఒక అవస్థ ఏర్పడుతుంది. అయితే కొందరు ఈ శారీరక వికారాలకు లోనవుతారు పాడేటప్పుడు. పాటకు అది అవసరమయిన అవస్థకాదు- అయితే పాటకుడలా కదలి నాదాన్ని త్రిప్పుతాడు. మనిషి చెక్కు చెదరకుండా పాడవచ్చును - విరుపులూ వికారాలూ పాటకు జరూరుకావు. అందుచేత నా వ్యక్తి అవస్థను విచారించు. కాని పాటను నిందించకు. నాదం మంచిదయితే పాడేవ్యక్తి లక్ష్యంలేకుండా అనుభవించవచ్చు ఆ నాద సౌఖ్యాన్ని -

"అయితే బావా ఇన్నికబురులు చెబుతున్నావుగదా - ఏదీ ఏవికారం లేకుండా నువ్వు పాడూచూద్దాం - ఏపాటి సుఖం కలుగుతుందోను"

"నాకు పాట విశేషం రాదుగాని నీ కామాత్రం రాగ విషయం చెప్పడానికి పాడుతాను. అని రంయిమని శబ్దిస్తూన్న మరప్రాయ్యి హోరు శ్రుతిగా నా సన్నని కంఠమెత్తి "ఆ" అని ఆరంభించేను. మా బావ మరప్రాయ్యిమీద కాఫీకి నీళ్లు కాస్తున్నాడు. ఆవేళ ఆదివారం - దిబ్బరొట్టి కాల్చుకొని నాలుగు గంటలకే ఫలాహారం చేసేసేం. దీపాలు పెట్టేవేళ కాస్త కాఫీత్రాగేస్తే చాలు. మరేమీ తినడం జరూరులేదని మే మిద్దరం ఏకగ్రీవంగా తీర్మానం చేసుకున్నాం - కాఫీ గుండవేసి గిన్నెమీద మూతపెట్టి - "ఏమిటి బావా! నేనేమీ వినలేదు - ఏదీ ఒక్కసారి తిరుగా పాడు" అన్నాడు - నాకు కంఠం కాస్త విడిపడ్డాది - కాస్త సంగతులు తూగుతున్నాయి. "గొట్టికి రేవేమిటి? ఎక్కడనువ్వు వింటే అక్కడే మొదలు రాగానికి - అని శంకరాభరణం ఈడ్వడం మొదలెట్టేను. "అ - అ - ఆ - ఆ - ఆ ఆ ఆ" అని పాడుతున్నాను - మంచి బాగా రాగం తూగుతూన్న సమయంలో బావా? "ఇక తెలిసింది" అన్నాడు రాగం ఆపి. ఏం తెలిసిందన్నాను. కాఫీ కప్పు నా కందిస్తూ "ఇది రాగంతో అ ఆ లు - మిగతా మూడు బర్లూ పాడి పాట వదిలేస్తావన్నమాట - ఈ భాగ్యానికి "ఆయి, తీయనడ మెందుకోయ్"

"అ - ఆ ఆ, అన్నది నాదానికి ఊతశబ్దం - (కాఫీ త్రాగి) భాగుందోయ్ బావా కాఫీ చాలా బాగాకలిపేవన్నాను. కొందరు న - న, నానా, నా, అని 'న' కారంమీద నడుపుతారు. ద ద రీ తుందర నరీ అని ఏవో కొన్ని శబ్దాలు కలగలుపుగా పలుకుతారు మరికొందరు. ఇవి కేవలం రాగానికి ఊత -"

"అయితే బావా సుఖం, -అ ఆల లోనా? నకారం లోనా? కలగలుపులోనా! దేన్లో ఉంటుంది -

"ఇవి సుఖమిచ్చేవికావు. రాగం సుఖంగా తూచి ఊర్పులను సర్దుతుందీ శబ్దంగాని శబ్దజాలాగాని -

"బావా కోపంపడకుగాని చిన్నపిల్లలు ఇంగిలీషు మాట్లాడుతామని ఏవో వికారపు మాటలాడినట్టు [illegible] పాడుతానని అర్థంలేని ఇటువంటి వికారపుశబ్దాలంటావేమిటి! ఆడేమాటకు గాని పాడే పాటకుగాని అర్థముండవద్దూ?

వాని ప్రశ్నలతో నాకు చీదరవేసింది. అతనికి సంగీత విషయమెలా బోధించడమో తెలిసిందికాదు - కొంచెమాలోచించి "బావా, ఇవేళమట్టుకు సంగీతంలో ఇది మొదటిపాఠంగా గ్రహించు - రేపు తిరుగా తక్కిన విషయాలు చెప్తానులే -

ఏదో చెప్పబోతున్నాడు -

నేను:—బావా సరే; ఆసంగతులన్నీ తరువాత మాటలాడుకుందాం గాని, నేను బజారుకుపోయి ఆకులు తెచ్చుకోడం మరచిపోయాను. చప్పున వెళ్లి నాగయ్య దుకాణం మీద కొంచెం పండుటాకులుగాని లేదా రెండు కిళ్లీలుగాని తీసికొస్తూ.

"బావా! నువ్వు వినుకోకు. నాకు సంగీతమంటే కొంచెం బోధపడిందిలే. చూడు కావలస్తే నువ్వుచెప్ప కుండానే నేనే సంగీతంపోల్చి నీకు చెప్తాను.

"సరే వేగంవెళ్ళి రెండు కిల్లీలు తీసుకురా - ఈలోగా దీపం నేను వెలిగిస్తానులే."

అలాగు ఈజీ కుర్చీలో కూర్చున్నాను. మా బావ తువాలు బుజంమీద వేసుకొని నాగయ్య దుకాణంకి వెళ్ళేడు. నే నలాగు సంగీతవిషయం ఆలోచిస్తూ కుర్చీలో కూర్చున్నాను. ఎందరో గాయక శిఖామణుల ఛాయలు నాకు కన్నులకు పొడ కడుతున్నాయి. అందులో లీనమయి పోయి అలా కూర్చున్నాను, సంగీతపు స్వప్న లోకంలో. చీకటి ఘనీభవించింది - దీపంపెట్టడానికి బద్ధకను వేసి, బావ కోసం చూచేను - రాలేదు. నాగయ్య దుకాణం పదిఅడుగుల దూరంలోనే ఉంది. ఇంతసేపేంచేస్తున్నాడు చెప్మా! వాడు దుకాణంమీద సామాను కళాదృష్టితో సర్దుకోలేదని అదంతా నీటుగా సర్దుతున్నాడు కాబోలు ననుకుని వెనకటి ఝురీపైట ఉదంతం తలుచుకొని నవ్వుకొన్నాను. కొంత జాలిపడ్డాను.

వీధి తలుపు బాహాటంగా తెరచిన చప్పుడయింది - వ్యక్తి ఆచీకటిలో కనబడలేదు - "రావయ్యా దేవుడా! నీకేం భయంలేదు" అని ఇంకోవ్యక్తితో పెనగులాడుతున్నాడు - మా బావ. ఆ వ్యక్తి 'హె - హ్నె' అన్నాడు. వారిద్దరూ చీకట్లో నీడల్లాగు నావేపు వస్తున్నారు. వానిని బరువుగా చేయిపట్టి బావలాగుతున్నాడు.

"ఎవరది బావా?" అన్నాను -

నీపాఠం నీకొప్పచెప్పేస్తున్నాను - ఇదిగో ఈతడు మంచి సంగీతపాటకుడు. నాగయ్య వీనికి పాటరాదన్నాడు నాగయ్యకేం తెలుసు పాటసంగతి. నీ దగ్గర ఇంతకష్టపడి నేర్చుకున్న నాకే అనుమానంగా ఉంది గదా - (ఆవ్యక్తి నుద్దేశించి "పాడవయ్యా ఆడపిల్లా లాగంతమోమాటం పడతావేమిటి? పాడు -

నేను:—అయితే ఉండుబావా! మనిషి నంత గాభరా పెడతావేమిటి - అదిగో ఆ బెత్తుకుర్చీవేసి అతనిని కూర్చోబెట్టు - కాస్త సర్దుకొని పాడుతాడులే - ఆ తొందరేమిటి?"

వానిని రెండుచేతులూ బలవంతాన పట్టుకొని బెత్తు కుర్చీ వేసి కూర్చోపెట్టేడు

'దీపం వెలిగించు' అన్నాను -

'ఇతను పాట మొదలుపెడితే వెలిగిస్తాను బావా! నేనలా వెళ్ళితే ఇతను పారిపోతాడు. అతను రానని ఈడ్గిలపడుతూ ఉంటే తీసుకొచ్చాను - నేను సంగీతం పోల్చుకున్నట్టు నీకు దాఖలా చూపడానికి. ఇతను పాడితేనేగాని నేను కదలను -

"అయితే అయ్యా! కాస్త పాడండీ!" అన్నాను. ఆతడు మారాడలేదు." మోమాటం పడకండి, కాస్త పాట వస్తే దాచుకోకూడదు. మేమేం పండితులంకాము, మీపాట ఆక్షేపించడానికి. ముఖేముఖే సరస్వతి. ఏమో మీకంఠంలో ఎంత సుఖంతూగుతుందో ఎవరు చెప్పగలరు. పాడండిసార్. మా బావ చాలా ఉబలాటపడుతున్నాడు."

'ఊఁ హుఁ' అన్నాడా వ్యక్తి.

నేను:—మీకు పాట వచ్చునన్నారా? ఎందు కింత అవస్థ?

ఆ వ్యక్తి:—న న న నా నా -

బావ:—బలే! అదీ మొగాడితనం, అంతేగాని పాడడం మానేస్తే ఎవరు మెచ్చుకుంటారు. బావా నామాట అబద్ధమేమో చూడు. ఇట్టే పోల్చేశాను - నాగయ్య వీనికి పాట రాదంటాడు. ఏమిటో చెబుతున్నాడా దుకాణంమీద ఉండి. వాడు నాకేం ఖాతరు - నాకుతెలిసినట్టు వాడికేం తెలుస్తుంది. బలవంతాన తీసుకొచ్చేశాను - ఇతణ్ణి.

నేను:—ఏమిటీ గొడవ బావా? అతడేమంటున్నాడో విననియ్యవేం? అన్నాను. చీదరగా -

బావ:—అనడం ఏమిటి సంగీతంపాడుతూ ఉంటేను. అదయినా విననిచ్చేవా; అంతా నీగొడవే! అయితే అతని నెప్పుడు వినడం - కాస్త నోరు మూతపెట్టుకుందూ - అని మా బావను కోపంపడి - ఆవ్యక్తితో "అయ్యా ఇక పాడండి వింటాం" అన్నాను.


ఆ వ్యక్తి:—న న న నా నా నా

బావ:—బలే! అదీ పలుకు -

నేను:—ఉండవోయ్ దేవుడా! అత డేమంటున్నాడో తీరళ్ళా విననీయవేం - ఊరుకో! ఇలాగు మధ్యను మాటాడితే నాకు చాలా కోపంవస్తుంది.

బావ:—గుప్ చుప్ - ఇక నేను మాటాడను - విను -

ఆ వ్యక్తి - ఊరకున్నాడు -



నేను:—అయ్యో ఏమిటీ అల్లరి? మీకువస్తే ఒకపాట ముక్క పాడండి -

ఆ వ్యక్తి:—న న న న న న నా నా నా నా...కు రాదు -"అన్నాడు -

నాకు ఒళ్ళు నీరయిపోయింది. మొగం జూమాలుమండి - శరీరంలో కంపం పుట్టింది. కొంపతీసేడు కాబోలు - 'బావా దీపం వెలిగించి తీసుకురా 'అన్నాను'- అతడు వెళ్లి పోకుండా చూస్తావా?" అంటూ కొట్లోకి వెళ్లి లాంతరు తెచ్చి అగ్గిపెట్టె ఇమ్మన్నాడు - అగ్గిపెట్టె ఇచ్చేనుగాని నాకు కాళ్ళేతులాడ లేదు. విపరీతంగా భయపడుతున్నాను. ఆతడు దీపం వెలిగించేడు. నా మొగం చరిచి నట్టయింది. భయపడ్డంత ఆపదా తెచ్చిపెట్టేడు. ఏందారి ఎలాతప్పతుంది నాకీ వురి! నా వెఱ్ఱిమొగంచూచి "ఏం బావా? ఏం జరిగింద" న్నాడు - అమాయికపు నవ్వు మొగంతో. నేను కాస్త ధైర్యంతెచ్చుకొని ఆ కుర్చీలో వ్యక్తి రెండుచేతులూ పట్టుకొని "మోహన రావుగారూ మా బావ వట్టి తెలివితక్కువ వాడు. క్షమించాలి వాణ్ణి మీరు" అని, మోహనరావును కాస్త మర్యాదచేసి తాంబూలమిచ్చి ఊరడిద్దామని - "బావా! ఏవీ కిళ్లీలు? అన్నాను."

బావ తెల్లబోయాడు, కిళ్లీలు త్రోవలో జారిపోయి ఉంటాయి వెతికితెస్తానని వెళ్ళిపోయాడు. మోహనరావు లేచి వెళిపోబోతున్నాడు. నేనుకూడా లేచి వానిని వీధి కొసదాకా అంపకంపెట్టి "నాన్నగారి కీ సంగతి తెలియనీయకండీ! మా బావనుగట్టిగా చీవాట్లు పెడతానన్నాను. ఆతను వెళిపోయాడు. మొన్నను సిరస్తాదారు గారింట పెళ్లిలో, జరిగిన అల్లరికే భయపడ్డాను. ఇంకా

ఆ భయం తీరనేలేదు. తిరిగీ క్రొత్త అపరాధం - అను కుంటూ ఇంట్లోకి వస్తున్నాను - నా వెనుక నే క్రీనీడలాగు మా బావ వచ్చేడు.

"అతన్నెందుకు లాక్కొచ్చావు బావా"? అని జాలిగా చూచేను వానిముఖం.

మాబావ (తెల్లబోయి) అతడెవరో నాకు తెలీదు బావా! నాగయ్య దుకాణం దగ్గర నిలబడ్డాడు- నాగయ్య "ఏం కావాలి బాబూ" అన్నాడు.- "అ- అ- అ- అ- ఆ - ఆ -" అన్నాడతడు - సంగీతానికిది ఊత గదా అని నేను పోల్చేను - "అచ్చా! బాగా పాడుతున్నాడే" అని పైకి మెచ్చుకున్నాను - నీకు వినిపిద్దామని వానిని రమ్మన్నాను. 'ర ర ర రా' అని కొంతసేపూ, "త - త - తా - త" అని కొంతసేపూ అన్నాడు. ఏదో, క్రొత్త సంగీతంకూడా వీనికి తెలుసునని చేయిపట్టుకొని కొంత మేరతీసికొని వచ్చేను. ఆతడు వెనుకకు ఈడ్డిల పడ్డాడు మోమాట పడుతున్నాడని - కొంచెం జబరు దస్తీమీద తీసుకొని వచ్చేను -

ఏమీ? అతడు వెఱ్ఱివాడా ఏమిటి?

కాదు; నత్తివాడు -

అలాగా? అయితే నాకు తెలిసింది కాదు - పోనీ ఇప్పుడేమిటయింది -

నా కొంపమీదకి తెచ్చేవు - ఇంకా ఏంకావాలి - అతడు మా సిరస్తాదారు కొడుకు - పెద్దకొడుకు; ముద్దుల కొడుకు:

అలాగా? అన్నాడు - వెఱ్ఱిమొగం వేసి.

ఏం చేయను?


దేహానికి ఆహారము ఎంత అవసరమో వెంట్రుకలకున్నూ అంత అవసరమే

జగత్ప్రసిద్ధమయిన "కామినియా" తైలము (రిజిష్టర్డు)

వుపయోగించండి



కేశమరాజము చక్కగ వృద్ధి అయ్యే మూలికలతో అది తయారు చేయబడినది. చలవ చేస్తుంది. ఇంపు అయిన వాసన వేస్తుంది.

ఒక సీసా 1 రూపాయి. 3 సీసాలు రూ. 2—10—0

వి. పి. చార్జి ప్రత్యేకం. అర్ధణా పోష్టుబిళ్లకు శాంపిలు పంపుతారు

ఒట్టో దిల్ బహార్




ఆకర్షణీయ మయిన సుగంధము కలది. అనేక అపరూప పుష్పములతో తయారు అయినది. శాంపిలు 2 అణాల బిళ్లకు పంపుతారు. వి. పి. చార్జి ప్రత్యేకం.

వెల పావు ఔన్సు సీసా రూ. 1-4-0. ఒక డ్రామ్ 12 అణాలు

సోలు ఏజంట్లు

ది ఆంగ్లోయిండియన్ డ్రగ్ & కెమికల్ కంపెని

బొంబాయి. 2



## శ్రీ పూడిపెద్ది వెంకటరమణయ్య

### III

ఏం బావా! నేడు భట్టారకవారం గద్దగుడ్లేమేనా ఫలహారానికి దొరికేయా ఏమిటి నీతిచంద్రికలో చెప్పినట్టు ఏమిటంత ముస్తాబవుతున్నావు? ఎక్కడికి ప్రయాణం?

“షికారు పోదామని” నావేపు చూచేడు ప్రార్థనార్థకంగా మాబావ -

నన్నుకూడా రమ్మంటావేమిటి? పిల్లికథతో మొదలెట్టేవు -

ఎక్కడికని మొదలడిగేవు తరువాత నేనూ వస్తానన్నావు - శకునం బాగానే ఉంది.

షికారుపోయి రావడానికి శకునం ఏమిటి బావా! ఏం రాచకార్యం గనుక!

అయితే రా బావా బీచికి వెళదాం?

‘బీచి’ అని బయల్దేరే ముందు అన్నావేం అపశకునం కాదూ?

‘బీచి’ అంటే అపశకునమా! కాదూ మరీ ఉప్పుస్ఫురణకురాదూ - బాగుందిలే అయితేనేం ఈ శకునాల పిచ్చిపెట్టుకుంటే ఇలాగే ఉంటుంది. మా పెత్తండ్రి కొడుక్కి పిచ్చి ఉండేది. అతడు రైలుస్టేషనులో టిక్కెట్లమ్మే దగ్గరకు వెళ్లి టిక్కెటిమ్మన్నాడు. ఏ ఊరికో చెప్పేడుగాని ఆమాట స్పష్టంగా టిక్కెట్లమ్మే వాడికి వినబడలేదు - కిటికీ అవతల ప్రయాణికుల [illegible] గోల్లూ విపరీతమయి ఆశబ్దాలే వాని చెవినబడి “ఏ ఊరికయ్యా తిలారుకా? ఆముదాల వలసకా అని అడిగేడతణ్ణి- ఆ ప్రశ్నకు మా పెత్తండ్రి కొడుకు ఎంతో నొచ్చుకొని విసవిస లాడుతున్నాడు.

“మాటలాడవేమయ్యా మతిపోయిందా” అన్నాడు బుకింగుక్లార్కు కోపంగా.

మా అన్నకీ కోపంవచ్చింది - మనసులో ఇమిడ్చుకోలేక పోయాడా కోపం “కానీవయ్యా దేవుడా! అపశకునానికాముదాలవలస అయితేనేం? తిలారయితేనేం” అని విసుక్కొని ఈవలకు వెళిపోవచ్చేడు.

శకునం మళ్లించుకుందికి - 'ఆముదబ్దంతిల' శబ్దం అపశకునాలు కావూ మరి? ఇంతలో ఆవిడా వచ్చింది సహస్ర కంఠ రాణుని చప్పరంమీద గొంగళీ పురుగులాగు నల్లగా ప్రాకుతూ, రైలు! ఆతడు శకునం మళ్లించుకునేసరికి రైలూ వెళ్లింది - శబ్దంలో శకునం మాడడమేమిటి బావా? అన్నాను

'అయితే మరిబట్టలు వేసుకో వెళదాం' అన్నాడు

బట్టలేముంది? ఈ బనియనుమీద ట్విల్లుకమీజు తొడిగేసుకుంటాను - ఖద్దరుశాలువా పైమీద వేసుకుంటాను - నాకా దిరేసు చాలు.

అంటూ పూర్తిగా కాలిన చుట్టపీక అలా మాచి దూరంగా పారేసి పెరట్లోకివెళ్లి కాళ్ళూ చేతులూ, ముఖం కడుక్కొని తువాలుతో తుడుచుకుంటూ నాగది గుమ్మంలోకి వచ్చేను - మాబావ పదిమూళ్ల బంగాళాఅంచు పంచ బంగాళకట్టు కట్టేడు - బనియనూ దానిమీద ఖద్దరుకమీజు తెల్లదీ తొడిగేడు- క్రాపింగు చక్కా దువ్వేడు - ముంజేతి మీద రగ్గు కాబోలు చక్కగా మడతపెట్టి ప్రదర్శనశాల లోని వస్తువులాగు మిలమలా మెరిసేటట్టు వెలుగులోకి పట్టుకొని నిలబడ్డాడు. రెండవచేతితో మలాకా కేన్ మెల్లగా ఊపుతూ - చిరునవ్వుతో నా వేపు చూచేడు - తన ముంజేతివేపు చూచుకున్నాడు.

ఏమిటి బావా "ఆ ముంజేతిమీదా? రగ్గాఏమిటి?" రగ్గేమిటి బావా? బాగుంది! ఓవర్‌కోటు.

అయితే అండర్‌కోటేదీ? ఆకమీజుమీద ఓవర్‌కోటు వేసుకుంటే నవ్వుతారు చూచినవాళ్లు. ఏదేనా షార్టుకోటు వేసుకో. అప్పుడు - ఓవర్‌కోటు వేసుకోవచ్చు, చలేసినప్పుడు.

'అలాగా' అని షార్టుకోటు కద్దరుది తొడుక్కున్నాడు.

తిరుగా అతి ఒయ్యారంగా ఆ ఓవర్‌కోటు ముంజేతి మీద అమర్చికొని 'రెడీ' అన్నాడు. నేనూ తయారయి ప్రయాణానికి సిద్ధమయినాం - ఈ వలకు వచ్చేం. వాని చేతులు స్వాధీనంలేక నేనే తలుపు తాళంవేసి ఇద్దరం బయల్దేరేం.

బావా! ఈ ఓవర్‌కోటు చాలా బాగుందోయ్. ఇదెక్కడిదీ నీవు వచ్చినప్పుడు తెచ్చుకొన్నట్టు లేదే!

లేదుబావా! ఈ ఉదయం ఎవడో షాకరు "కోటు కోటు బనాత్‌కోటు" అని కేకపెడుతూ కోట్లమ్మ తెచ్చేడు. చలికాలంకదా ఒకకోటు కొందామని బుద్ధి పుట్టింది - ఆ మూటలోకల్లా నాకీకోటు సరిపోయింది అందంగా ఉంది కూడాను - కాస్త పెద్దపొట్టవాళ్లం కాదు బావా? మనకు సరిపడేకోటు దొరకడం కష్టం - ఇది చక్కా నాకోసమే కుట్టించినట్టు నాకు సరిగా సరిపోయింది - అంతా ఉన్నేను - చూద్దూ ఎంతమెత్తగా ఉందో - రంగూ, కనబడీ కనబడని అడోరియా ఎలాగుంది బావా? ఇదే మనం గుడ్డకొని కుట్టించుకుంటే ఏ ఏబది రూపాయిలో అవుతుంది.

అయితే ఇది ఎంతకు కొన్నావు రూపాయిన్నరకా.

నిజమే? మునివ్రేళ్ళతో కోటంట చూచేను - మృదువుగా ఉంది రంగు చాలా ప్రశస్థంగా ఉంది. చౌకగానే కొట్టేవుబావా! అని వానిచేరువనే నడుస్తూ బీచికివెళ్లేం.

చలిగాలి. జోరుగా వేస్తూంది - సీతకాలం - ఖద్దరు శాలూనిండా చెవులంటూ కప్పుకొంటూ - తగిలించు బావా ఓవర్‌కోటూ అన్నాను.

వీళ్ళందరూ తెలుగువాళ్లు బావా, ఓవర్‌కోటు సాంప్రదాయం వీళ్లకు తెలీదు. మీదు మిక్కిలి తెలిసినవాళ్ళలాగు నవ్వుతారు కూడాను. తెలుగువాళ్లకీ ఫాషన్సేం తెలుసు బావా!

రెండడుగులు ముందుకెళ్ళేమంటే ఆ తీర్థపురాళ్ల దగ్గర ఆంగ్లోఇండియన్సు ఆడూ మగా షికారు తిరుగుతూ ఉంటారు; అక్కడకు వెళ్ళేముందు - వేసేస్తా నీకోటు వాళ్లుచూచి మెచ్చుకుంటారు' అన్నాడు. ఆమాట కాస్త నాకు సబబుగానే కనబడింది ఆగుడ్డ విలువా ఆకోటు ఫాషనూ వాళ్లకే తెలుసును మరి. వాళ్లు కోటు మీద కోటు వేసేడని గోలెత్తి చప్పట్లు చరుస్తారు. వెనుకటికి ఎవడో పనసకాయ చూచి ఎంత ఆగాకరకాయో అని గంతులాడేడట. మనవాళ్లు తమకు తెలియని సృష్టిని

కూడా హేళన చేస్తారు తామే సర్వజ్ఞుల మనుకొని - ఒక ఘాటు మాజిల్లావాడు జయపురం వెళ్లి ఊరంతా చూచి యింటికివచ్చి ఆయింటి ఆతనితో రహస్యంగా అన్నాడట "ఏమిటోయ్ ఈ అడవిసృష్టి? అన్నీ బాగానే ఉన్నాయి గాని రెండు తోకలగేదె లేమిటోయ్ నే నెప్పుడూ చూడ లేదు'' అన్నాడట ఏనుగులను చూచి - ఇంటికి కథలూ కబురులూ పూర్వం ఉన్నవీ క్రొత్తగా కల్పించినవీ ఎన్నో అలా చెబుతూ, ఆ సాయంతనపు చలిగాలి కెగపడే పంచ కట్టు సవరించుకొంటూ, గాలి కెగిరి టప్పు టప్పున చప్పుడు చేస్తూన్న ఉత్తరీయపు చెంగులు మడచి చేతులక్రింద ఇమిడ్చి కొంటూ, కాస్త దూడలు ఏడకిస్తూ నడుస్తున్నాను. మా బావ ప్రక్కనే మా బావముందు చూస్తూ చేతిమీది కోటుమడత చూచుకుంటూ కఱ్ఱ ఊచుకుంటూ కొంతదూరం అదేపనిగా నడచినిలచేడు నేనూ నిలబడ్డాను. ఇంకా మెరుగు పొద్దుంది. సాంధ్యరాగ రేఖాంకురాలు పొడుస్తున్నాయి. బావ వెనుకకు తిరిగి చూచేడు - దూరాన విడిచేశాం ఆ తెలుగు షికారు సంఘాన్ని - ఆంగ్లో ఇండియన్సు ఆడుతూన్న తీర సమీపానికి వచ్చేం - "ఈ చేతికఱ్ఱ పట్టుకోవోయ్ బావా" అని నాచేతికందించేడు - మలాకాకేన్ కప్పులో చేయి పైకితీసి కఱ్ఱందుకున్నాను - బావ ఓవర్ కోటు తొడుక్కున్నాడు. ఆ కోటులో కొన్ని మడతకుట్లూ, కొన్నిచోట్ల బొత్తాయీలూ కొన్నిచోట్ల వెలుతులూ ఎన్నో ఉన్నాయి వాని ఉపయోగా లేమిటో నాకూ తెలియలేదు, మా బావకీ తెలియలేదు. మాబావకా కోటు గంధం పూసినట్టు సరిపోయింది - వానియెత్తు పొట్టమీదికి బొత్తాయీలు పెట్టేసుకుని - తలమీదనుండి చెవులుకప్పి చెక్కిళ్లురాసి గడ్డంక్రిందికి చేరుమాలు ముడిపెట్టు కున్నాడు నాచేతిలో చేతికఱ్ఱ అందుకుని నడవడం ప్రారంభించేడు - నేనూ వానిచేరువనే నడుస్తున్నాను. వానికేం ఉన్ని కోటూ చిన్ని చలిటోపీ తయారు చేసుకున్నాడు - ఆచేతి రుమాలుతలకు తీర్చికట్టుకున్న కూర్పు గమనించవలసిందే- ఎదుట అద్దమేనా లేదు - అతి చక్కగానున్నగా మడత తీర్చి మొగంచుట్టి కట్టుకొని దానికొనలు రెండూ గడ్డం క్రిందికి ఒక ఓరగా ముడివైచేడు. ఆముడి కొసలు పూరే కులు విరిసినట్టు కనబడుతున్నాయి. అది కట్టుకొనుటవల్ల ఏదోవింత అందంవచ్చింది వాని ముఖానికి - కొనసమసి బారిన తెల్లగాజు "డోము"లా గుంది వానితల. లలాటా గ్రాన చుట్టుకొని తొంగిచూస్తూన్న ముంగురులతో - వాని నడక ఎంతో ఒయ్యారంగా క్రొత్తగా కనబడుతూంది - నా అడుగు కాస్త వెనుకపడ్డాది - ఆ పల్లవునడుం ఆవత్తు నితంబాలూ ఆ భారాన తూగే గజగమనం - ఎన్నో వింత లక్షణా లమరేయి వానికి- నేనే వానిని పోల్చుకో లేక పోయాను. ఇందుకే మనవాళ్లు 'ఫాషన్స'ని దేవు లాడుతారు - నిజమే - కొన్నిదుస్తులు వేసుకుంటే నూత్న కళలు నూల్కొంటూ యీ వ్యక్తిలో - ఆంగ్లోఇండి యనుల మధ్యకువచ్చేం - వాళ్లు మా యిద్దరినీ వింతగా చూస్తున్నారు. మేమూ వాళ్లను మరింత వింతగా చూస్తున్నాం - నీటితోటీ ఇసుకతోటీ ఆడుకుంటున్నారు. పీతలనుబట్టి కాళ్లూడదీసి కలగలుపుగా నవ్వుతున్నారు కొందరు - మాకు వారిక్రీడలూ, విలాసాలూ వింతగా కనబడుతున్నాయి - మా కదలికే వారికి వింతగా కనబడింది కాబోలు - ఒక యువతి ఇసుకలో పిచ్చుకగూడు కట్టు కుంటూ లేచినిలచి చేతులు దులిపికొని చప్పటులు చరచి చేరువనున్న యువతి నుద్దేశించి కాబోలు కిచకిచా నవ్వింది. ఆమే నవ్వింది. ఆ నవ్వులు రెండూ అక్కడా అక్కడా ప్రతి ధ్వనించేయి - ఆ తీరాన పెద్ద కెరటమెత్తి పడేసిన నత్తగుల్లల చప్పుడులాగు - గల్లుమంటే గిల్లుమని అట్ట హాసాలు అన్నిముఖాలా వెడలుతున్నాయి - కోతులలాటి వాళ్లు వీళ్లు - ఒకరు నవ్వితే అందరూ నవ్వడమే - ఒకరు గెంతుతే అందరూ గెంతడమే. బాగుంది నవ్వు. బాండు - మేము ముందుకు నడచిపోతున్నాం; వాళ్లలాగ నవ్వుతునే ఉన్నారు. నేను బెదురుగా వాళ్లముఖాలు చూచేను వాళ్లదృష్టులు మామీదనే ఉన్నాయి. మమ్మలనే చూచి నవ్వుతున్నారేమో అనిపించింది నాకు - నవ్వితే నవ్వు తారు - అనుకొని మేమిద్దరం ఒకరిచేరువ నొకరుగా నడచి పోతున్నాం. వాళ్లమూక కొంచెందాటేం - బ్రతుగు జీవుడా అనుకున్నాను నేను. మాబావ ఆక్రోశం చూచు

కొని ఒయ్యారాలొలికిం చేస్తున్నాడు - పైకి వినబడేవారి నవ్వులుగాని, పైకి వినబడని నా ఊహలుగాని వాడు గుర్తించనేలేదు - అక్కడ కొంచెం ఆగి సంతుష్టితో నిండిన చూపులతో సగర్వంగా నన్నుచూస్తూ "బావా అయితే ఎలాగుందంటావు నాకోటుని రంగూ, ఫాషనూ కూడా ప-రూపాయిన్నర చేస్తుందా?" అని కొన్నిప్రశ్నలు వరసగా నన్నడిగేడు. నాకు దానిమీద దృష్టేలేదు - వెనుదిరిగి చూచేను - చప్పట్లు చరుచుకుంటూ, ఎత్తెత్తి పొడవాటి కాళ్లువేస్తూ, పొట్టిగా నెగిరిపోయేటట్టు పరిగెడుతూ మా వెనుక నొక ఆంగ్లోఇండియన్ పడుచు వస్తూంది - హలో!

మరొక యువతి వచ్చింది. ఆమె కమీజుమీద చీరకట్టు కట్టుకొన్నది. కాస్త నల్లని శరీర చ్ఛాయగలది. మొగానా పౌడరు పూతా మొలకు పిండివడ్డాణం - నూదిమడిమల జోడుమాత్రం తొడుక్కుంది ఆమె వచ్చి అదో రకంగా సలాంచేసి "మీ సేవకురాలు నమస్కరిస్తూంది" అన్నది ఆ అర్థంవచ్చే ఇంగ్లీషు అసంపూర్ణ వాక్యాలలో - ఆమెకూ యేదో జబాబు సణిగేను - మా బావ ఆ వింతచూస్తూ తెల్లపోయేడు - ఏమంటే ఏంతప్పు - ఆడువాళ్లు - పగటి వెలుగు వెలిసిపోతూంది - వాళ్లిద్దరినీ మమ్మల నిద్దరినీ కలిసి కట్టుగా ఒకచోట ఆ విజనప్రదేశంలో ఎవరేనా చూచి



గాలో మంటూ ఆగిఉన్న మా యిద్దరనూ ఆవురులు క్రక్కుతూవచ్చి చేరింది - ముందుగా బావనుచూచి పలుకరింపు వాక్యమేదో అంది - తరువాత నన్నూ పలుకరించింది ఆ నవ్వూ, ఆ చురుకుతనం, అమోమాటంలేని పరిచయ ప్రకటనా, చూడడానికి నాకు ముచ్చటవేసింది - ఆమె పలుకరింపులకు తగిన ప్రతివాక్యా లేవో నావంతూ మా బావవంతూ కూడా నేనే గొణిగేసేను. ఇంతలో

నట్టయినా ఏం కథలల్లుతారో - ఆయువతులేం కల్పనలు చేస్తారో - నాకు జంకూ భయంకూడా వేసేయి. చీకటి పడుతూంది. బావా ఇంటికి మరలుదామా అన్నాను.

"మాధవా! వనరథమ్మును, మరలనిమ్మ" అనుకున్నాని పద్యపాదం, మరవేం - మాతో సరిగా నడుస్తున్నారా యువతులిద్దరూ నవ్వుతూ కేరుతూ అర్థంలేని అస్పష్ట ఆంగ్లవాక్యాలేవో కిచకిచలాడుతూ - మా బావ నవ్వా

లదా - ఇంతలో మం కయువతి చేరింది - ఆమె తెల్లని గౌను తొడుక్కుంది - దాని వక్షోభాగాన ఒక ఎఱ్ఱగుడ్డ పేలిక సూదినాటున వ్రేలాడ విడచింది - రాగిరేసాల లాటి పొట్టిజుట్టు తలకట్టు సవరించుకుంటూ ఆమెకూడా వచ్చి ముందుగా మా బావకు తరువాత నాకు - (Good evening) చెప్పి ఆ యిద్దరి యువతులనూ కలిసి నవ్వుతూ కేరుతూ మా వెంట వస్తూంది

మేము తీర్థపురాళ్లుదాటి కొంత మేరవచ్చేం వెనుకనున్న ఆంగ్లో ఇండియన్ గుంటలు కొందరు చప్పటులు చరిచి నవ్వడం మొదలెట్టేరు. ఆ ముగురాడు వారూ మమ్మును వదలకుండా వెంటవస్తున్నారు - మమ్ముల ననేకవిధాల హేళనచేస్తున్నారు. కిచకిచ లాడి గీపెడుతున్నారు - మన తెలుగువాళ్లు వాహ్యాళిచేసే తావుకు కూతవేటుదూరంలో ఉన్నాం మేము. నాకు కాస్త ధైర్యం కలిగి కొలదిగా హైందవ లక్షణాలు గల ఆ చీరకట్టు సింగారవతిని చూచి "మాతో మీకేంపని" అని అడిగేను.

ఆమె "నేను మంత్రసానిని మీకల వెప్పుడయితే అప్పుడు మీ సేవచేయుటకు సిద్ధముగా నున్నా"నంది.

ఎఱ్ఱగుడ్డపేలికగుర్తుగల యువతి ముందుకువచ్చి "నేను రెడ్డుక్రాసు సొసైటీవారి నర్సును - మీకలవెప్పుడయితే అప్పుడు హాజరవతాను -" అంది.

ఎందుకో నాకు తెలిసిందికాదు - మంత్రసానీ నర్సూ నాకెందుకూ? అని నిలబడిపోయాను.

ఇంతలో ఆ పొట్టిగౌనులో పొలతివచ్చి రెండు చేతులూ పైకెత్తి మాకెదురుగా నిలచి ఆచేతులూ చాచూ "మీ దంపతు లిరువురనూ ఆ సర్వేశ్వరుడూ కరుణించి రక్షించుగాక - మీకొక మంచి కుమారుడు కలుగును గాక!" అని ఆశీర్వాద వాక్యాలు ఆంగ్లంలో అని కనులు తేలవైచి ఆకాసంచూచి అంతలో అట్టహాసం చేసింది. ఆ యిరువురూ విరగబడి నవ్వుతున్నారు.

నాకేమీ అర్థం కాలేదు వాళ్ళా నవ్వు పట్టలేక నేల కూలబడినవ్వుతున్నారు. ఊపిరులు మరలించికోలేకుండా - మాకాళ్లలో బడి నవ్వుతూన్న ఆయువతులను మెల్లగా తప్పించుకొని ఈవలకు వచ్చేం.

వాళ్ళేమేమో కీచుగొంతుకలతో అరుస్తున్నారు - ఆ గోల వినిపించుకోకుండా దడదడా ఇసుకలో తెమలినంత వేగంగా అడుగులువేస్తూ మన తెలుగువాళ్లున్న దగ్గరకు వచ్చేం - ఆ యువతులు వెనుకకుండిపోయారు.

అటునుండి మాకెదురుగా మాకచేరీ సిరస్తాదారు వస్తున్నాడు - నాకు కాస్త ధైర్యంకలిగి నవ్వుముఖంతో సవినయంగా వానిముఖం చూచి నమస్కరించేను - ఆతడు నా నమస్కారం అందుకుంటూ ఆ చీకటి వెలుగును చీల్చుకొని మా బావను నిదానంగా చూచి - పక్కుననవ్వి "ఎవరీతడు" అని నన్నడిగాడు

మా మేనబావ అన్నాను

తిరుగా ఆతడు నవ్వి "నయం" అన్నాడు.

ఏమీ అన్నాను.

ఇదేమిటీ కోటు తొడుక్కున్నాడు? అన్నాడు

ఓవర్కోటూ చలికి తొడుక్కున్నాడు.

ఏమీ బాగులేదు? అన్నాను.


తిరుగా మా సిరస్తదారు నవ్వేదు హేళనగా?

ఏమీ నవ్వుతున్నారు - తొడుక్కోకూడదా? అన్నాను నాకు మనసు కొచ్చింది. కాస్త ఆ సంగతి నా ప్రశ్నధ్వనిని బట్టి మా సిరస్తదారు పోల్చేడు కాబోలు- తొడుక్కోమనవయ్యా నాకేం పోయింది ఆతడు గౌనూ గాగరాకట్టుకున్నా నాకేమీ అభ్యంతరంలేదు -" అన్నాడు.

ఇది గౌనూ గాగరా కాదే! అన్నాను నేను -

"గౌనూ గాగరా కాదుగాని గర్భిణీస్త్రీలు తొడుక్కునే కోటు; ఆతని పొట్టకూడా చక్కగా అమరింది దానిలో" అన్నాడు.

అలాగా? అని వెఱ్ఱిమొగం వేసెను - మా బావ త్రుళ్ళిపడి కోటు బొత్తాయీలు విప్పి వేస్తున్నాడు - మా బావమరి మాటాడలేదు తెల్లబోయి దిగాలపడి అతి దీనంగా ఆ కోటు మడత చేత్తో పట్టుకొని నడుస్తున్నాడు. ఆ యువతు లాడినమాటలన్నీ ఒక్కొక్కటీ ఇప్పు డర్థమవుతున్నాయి నాకు అవే. తలుచుకుంటూ నవ్వుకుంటూ ఇల్లు చేరేం - బాగా చీకటి పడిపోయింది బావ ముఖ మెలాగుందో!



## శ్రీ పూడిపెద్ది వెంకటరమణయ్య

### IV

నేనూ మా బావా వీధి అరుగుమీద కూర్చుని పళ్లు తోముకుంటున్నాం - మా బావ నాదగ్గరకువచ్చి పదిహేను రోజులకు పైగా ఔతుంది - కాని ఆవూళ్లో మావీధితప్ప ఇంకేపట్టణభాగం వానికి తెలీదు - ముఖ్య వ్యక్తులను బొత్తిగా ఎరుగడు.

'ఎవరుబావా ఆ వచ్చేది?' అన్నాడు. మా కుడిచేతి వైపు వీధికొసకు కలయొగుపున చూస్తూ - నేనటుచూచేను - నవ్వేను.

"ఏం బావా నవ్వుతున్నావు?" అన్నాడు.

"ఏమీ లేదు - ఆమె Miss. Apple" అన్నాను.

"దొరసానా?" అన్నాడు -

"ఆఁ దొరతో కలిసి ఉంటేను" అన్నాను.

ఆమె మా చేరువకివచ్చింది - ఆమె నెగాదిగ చూచేడు- వెంట నొక ముసలిదుంది - ఆమెనూ చూచేడు - కొంచె మాలోచించేడు "బావా! నామట్టుకీమె జారస్త్రీలా కేన బడుతూంది - ఏ మంటావ్" - అన్నాడు.

'ఔనోయి',

అయితే ఇంగిలీషుపేరు చెప్పి దొరసానంటావేం!

ఈమె సానిగదా. దొర ఆడాలో ఉంటే దొరసాని కాదూ? పేరు ఆమెకు తమాషాగావచ్చింది - ఆమె అసలు పేరు అప్పలనర్సు - ఆపేరే తెరపైకి వెళ్లగానే Miss. Apple nurse అయింది. అయితే ఉచ్చారణ సౌఖ్యానికి మిస్. ఆపిల్ అంటాం. ఇలాటి మిస్‌హాపు (Mishap) లు ఎన్నో ఈరోజుల్లో తటస్థిస్తున్నాయి.

ఏమీ ఏమిటయింది.

ఇంకేంకావాలి - ఈ మధ్య నీమె సినీమాలో ఆక్టు చేసింది - నాటినుండీ ఊరంతా ధూమ్‌ధామ్ ఎగిరించేస్తూంది.

ఔనుబావా సినీమాలో ఆక్టుచెయ్యాలి.

నువ్వేకాదుగద? అన్నాను.

నేనయితేమాత్రం ఇప్పుడీ సినీమాలకువెళ్లినవాళ్లందరూ నాకంటె ఘనులా ఏమిటి? ఆమాటకొస్తే నాకున్న కళాజ్ఞానం వాళ్లకుందీ?


నీ మొగం.

ఏమీ? నామొగం సినిమాకి పనికిరాదంటావా?

మొగం కడతేరా కడుక్కో చిదపచ్ఛిదపగా ఉంచి - చిక్కనిదంతా పలుచన చేసుకున్నావు.

అయితే మరి ఎప్పుడు - చాలా ఆత్రంగా అడిగేడు వెత్తి ఆనందంముఖాన విరుస్తూ.

నాకు వానిఉబలాటంచూచి భయం అనుమానంకూడా కలిగేయి - వెత్తివాడిలాగా ఊసుతల్చుకొని ఇంత మొగం చేసుకుంటున్నాడు - నాతో చెప్పిగాని చెప్పకుండాగాని



(ఎవరుబావా ఆ వచ్చేది)

ఉడాయించేస్తాడేమో అన్న అనుమానంకలిగింది నాకు - అధ్వాన్య తిరుగా స్వహస్తగతం అవుతుందన్న భయం ఉండనే ఉంది.

తువాలుతో మొగం తుడిచీసుకొని "చూడు బావా! నిజంచెప్పు నేను సినిమాకి పనికిరానూ?

పనికివస్తావులే - కాఫీ కాచుకోవద్దూ? పద లోపలకు కాఫీ కలుపుకుంటూ సినిమా కబుర్లు చెప్పుకొని చొక్కిపోదాం.

రెండుచెంబులూ చేత్తోపట్టుకొని అరుగుదిగి ఇంట్లోకి వెళ్లేడు మాబావ ఏవో మాట్లాడుకుంటూ తనలో తానే - నేను గదిలోకివెళ్లి చొక్కా వేసికొని ఈవలకువచ్చేను - మాబావ 'స్టవ్' వెలిగించి నీళ్లుపెట్టేడు గిన్నెలో దానిమీద.

"మంట బాగులేదు కాస్త పంపుచెయ్యి" అంటూ అక్కడున్న కుర్చీలో కూర్చున్నాను.

పంపుచేస్తూ - బావా నన్ను సినీమాకు పంపుతావా?

ఓ తప్పకుండా!

బావా సినీమాలో ఆక్టుచేయడం నీవనుకున్నంత సులభమైందికాదు నటకుడు కాబోయేవానికి అభినయమేమిటో తెలియాలి - కాస్త అనుభవంకూడా ఉండాలి - ఆపయిని రూపంఉండాలి - కాస్త పాడగలవాడయి ఉండాలి. ఇన్ని ఉంటేనేగాని సినిమాకి పనికిరాడోయ్ బావా నీవద్ద ఈ పైని పేర్కొన్న నాలుగు లక్షణాలలో ఒకటయినా మచ్చుకు కానరాదుగదా నీవు సినిమాకువెళ్లి ఏంచేస్తావు.

అభినయం ఎందుకుబావా? ఆడువేషం వేయను - సానివేషం వేయను - మరి అభినయమెందుకూ - రూపం ఇలాగున్నానుగాని వేషంమీద మంచి బాగుంటానుబావా. ఆ Miss. Apple ఏంబాగుంది మరి? ఇక పాటకా! ఆమాత్రం కూనురాగం తియ్యగలను - అయితే ఒక్కదాని

కాలోచిస్తున్నాను - అనుభవంమాట - అలాగన్నావుగదా? మిస్. ఆపిల్ కి సినీమాలోకి వెళ్ళకముందూ ఏం అనుభవం ఉంది.

ఆమె లలిత కళా నాటక సమాజంలో నాయికగా కొంతకాలం నటించింది - ఆపయిని వేశ్యగదా సమయానుకూలంగా నటించగలదు అని సినీమావాళ్లు ఆమెను వేయి రూపాయిలిచ్చి తీసుకొని వెళ్ళేరు - ఆమెకూడా పాడు చేసిందని భ్రష్టలోకం సణుగుతూంది.

కళా జ్ఞానం లేదుబావా ఆమెకు - నాకున్నాదికామా.

పోనిస్తూ బావా? ఇంకోమ్మాటు చూచుకుందాంలే, సినీమామాట ఈలోగా ఆ విషయం కొంత తెలుసుకో - ఎలాగు చూచినా కొంత అనుభవం ఉండాలి.

అదెంతలో మాట

మేమిద్దరం కాఫీ త్రాగేశాం . వరపనులతో వాళ్ళా దినమంతా గడిపేం మెల్లగానూ నడిగానూ - సాయంత మయింది - ఇల్లుచేరుకున్నాను - మా బావ ఏమంత హెచ్చరికగా కనబడలేదు నామట్టుకు - ఏదో ఆలోచిస్తూనే నామాటలకు గురికి బారెడుదూరంలో జబాబుచెబుతూ ఇంటిపనులన్నీ చక్కబెడుతున్నాడు - వాని పరాకు నాకు కాస్త అనుమానంకలిగించింది - కాని నేనేమీ మాటాడ లేదు - నా మంచంమీద నేను పడుక్కున్నాను. తన ప్రక్కమీద తాను పడుక్కున్నాడు - రోజూ గంటలకొలదీ ఆసమయంలో బాతాఖాని సాగించేవాడా నాడేమీ మాటాడకుండా పడుక్కున్నాడు - నేను ఏవో ఆలోచిస్తూ అలా పడుక్కున్నాను - నాకు చిన్న కునుకుపట్టింది.

నిద్ర వాకిట్లో వందిమాగధగణం - పడుక్కునే వ్యక్తికి బహు పరాకుచెప్తాయి - నల్లులు - నన్ను కాస్త మేల్కొల్ప పడం మొదలుపెట్టేయి - నేను రాజలాంఛనంగా కన్నులు మూసికొనే "బావా" అని పిలిచేను - పలుకలేదు - నల్లులు నన్ను పిలుస్తున్నాయి - లేచి కూర్చున్నాను. చిన్నదీపం చీడీ అంచున వెలుగుతూంది - బావ ప్రక్కవైపు చూచేను- వట్టిదే! ఏమయినాడు చెప్మా - అవలకు ఆచమించడానికి పోయేడనుకున్నాను - ప్రక్క దులుపుకొని - దీపం వెలుగున ఒక్కటి రెండు నల్లులను చెరపట్టి చంపి చెండాడి - తిరగా మంచంనడుమను కూర్చున్నాను - బావజాడ లేదు. దీపం చేత్తో పట్టుకొని వెళ్లి వీధితలుపు చూచేను - గడియవేయ లేదు - చేరబెట్టిఉంది- తలుపు తీసుకొని వెళ్లి గుమ్మంలో నిలబడి 'బావా బావా'! అని పిలిచేను - పలుకలేదు - ఏమయినాడో! Miss. Apple ఛాయ నా కన్నులకు కట్టింది-నాకు ఒళ్లు జల్లుమంది - అయ్యో! ఈ వెఱ్ఱివాడు-దానింటికి పోయేడు కాబోలు - నిష్కారణం చెడి పోయాడు - దినంలో నాలుగయిదుసార్లు ఆమెనుగూర్చి అడిగేడు - వానిదగ్గర నాలుగో అయిదో రూపాయిలున్నట్టున్నాయి - పోనీ డబ్బుమాటకేం ముత్యంలాంటి బావ మూలుగుపాలయి పోతాడు - ఏం దారి దైవమా! ఇక వానికి సంరక్షణ చేయాలి కాబోలు! అని ఏమేమో ఆలోచించుకుంటూ వచ్చి లోపల తలుపు గడియవేసికొని నా మంచంమీద కూర్చున్నాను. గంట గంటన్నరసేపు - బావ రాలేదు - పడుక్కున్నాను - కోడి కునుకుగా భళ్లున తెల్లారుతూంది. బావ జాడలేదు - ఏమయిపోయినాడో - నేనిలా కూకుంటే తప్పుకాదూ? దడదడా మొగం కడిగేసుకొని చొక్కా ఖండవా వేసికొని బావను వెతగబోతున్నాను - చేరబెట్టిన తలుపు తెరచేను - గుమ్మంలో దృశ్యంచూచి నాగుండె జారి పోయింది - ఆ ముఖాన నెత్తురేలేదు - పాలిపోయి పచ్చదనం అంకురించింది-కనులెఱ్ఱగా చింతనిప్పుల లాగున్నాయి- తలకేదో కట్టుకట్టి విప్పినట్టు తలచుట్టూ కట్టు ఆనవాలుగా క్రాపింగుజుట్టు నొక్కుకొని పోయింది - కొనప్రాణంతో ఉన్నట్టున్నాడు. అక్కడక్కడ తాంబూలపు మరకలున్నవి వాడు పెదవులువిప్పి జాలిగా నవ్వేడు - వానినెగాదిగచూచేను - చొక్కామీద పసుపురాగు లున్నాయి - వానిమీదినుండి గాలి నామీదికి వీచింది. గంధకం వాసన వేసేడు - "ఆఁ! అయింది బావపని - అనుకున్నంతా తెచ్చుకున్నాడు - అనుకొని - ఏంబావా! అని పలుకరించేను - ఊఁ! అంటూ మొగం చిన్నదిగా చేసుకొని నా ప్రక్కనుండి తలవంచుకొని లోపలకు వచ్చి తన ప్రక్కమీద పడుక్కొని "రామచంద్రా!" అని జాలిగా స్మరించేడు.

వానిని నిదానంగా చూచేను. పాదాలు కాస్త మెరుగు చేసినట్లు కనబడ్డాయి - కన్నులు మూసికొని 'అమ్మా' అని మూలుగుతున్నాడు. ఏంబావా? ఎక్కడకు పోయేవు! ఏమిటి నీవంట్లో బాధ? అన్నాను.

అలసిపోయాను బావా? నీరసం జాస్తీగా ఉంది - కాస్త కాఫీకాచి ఇస్తేవా? నీకుమహా పుణ్యముంటుంది. తరువాత అంతా చెబతాను.

నీవు చెప్పకుండానే తెలిసిందిలే - కావాలి - ఏమీ నిన్నన్ని విధాలా కళ్ళల్లో పెట్టుకుంటూన్న నాతో చెప్ప కుండా నీవలాగెందుకు వెళ్ళేవు - అంటూ లోపలకు వెళ్లి కాఫీ కలిపి తెచ్చేను.

అమ్మా! అమ్మా! అని మూలుగుతున్నాడు బావ

వానిముఖం చాలా పాలిపోయింది - ఆ ప్రొద్దుటి మసక వెలుగులో మరింత కళావిహీనమయి కనబడుతూంది - బావా ఎవరయినా డాక్టరును తీసుకొనివస్తునా! అన్నాను - వద్దు వద్దు అన్నాడు కన్నులు మూసుకొనే - ఇదిగో కాఫీత్రాగు అన్నాను - దగ్గనలేచి కూర్చొని కాఫీ కప్పందుకొని చప్పన త్రాగేసి మరొకకప్పు కావా లన్నాడు - తెచ్చియిచ్చేను - త్రాగేశాడు - అది వాని ఆఖరు చురుకుదనం అనుకున్నాను - కాస్త ఊగినట్లు తోచేడు - వెనుకకు పడిపోతాడు కాబోలు ననుకున్నాను. నిట్టూర్చి కన్నులు విశాలంగా తెరిచి "బావా! నీకు కన్నుల మొయ్యా కోపంవచ్చిందా! అన్నాడు. నీకు పీక మొయ్యా కోపంవచ్చింది - ఏంచేసేవు ఇంత తూలిపో యావు? అన్నాను.

అదేమో ఇలాగవుతుందని నేననుకున్నానా? లోకమో పాడో అని ఒప్పవున్నాను - నాకు తలప్రాణం తోకకు వచ్చింది - ఆ సినీమా దేవులాట నన్నింతకు తెచ్చింది బావా?

సినిమా అంటే ఇదా?

ఏమో నాకేంతెలుసూ అనుభవముండా లన్నావు కావూ! అవకాశం చిక్కిందికదా అని వెళ్ళేను.

చిక్కింది అవకాశం కాదు - నీ శరీరం చిక్కింది - ప్రాణంచిక్కింది. నా గౌరవమర్యాదలు చిక్కేయి; పోనీ ఇప్పుడయినా నీవంట్లో బాధఏమిటో కాస్త చె డాక్టరును పిలుస్తాను మందు ఇప్పిస్తాను. మందేమీ అక్క లేదుబావా? కాస్త సర్దుకుంది - ఏం జరిగిందో చెప్ప విను.


నేనుకిళ్లీ కోసం నాగయ్య దుకాణం దగ్గరకు వెళ్లే వాడు కిళ్లీకడుతూ ఉంటే మాట వరసగా "నాగ ఎప్పుడేనా నాటకంలో వేషంవేసేవా? అన్నాను లేదు బాబూ, కాని, వేషం వెయ్యాలన్న సరదా ఉ న్నాడు. గిరజా చుట్లలు మెడమీదికి సవరించుకుం "నాకూ ఏదేనా వేషం వెయ్యాలని ఉందన్నా నాప్రక్క నిండు జుట్టుముడితల వాడొకడు నిదాని నన్ను చూచి బురువుదుద్దుల చెవి తమ్మలూచి - చేతుల వ గులూ గొలుసూ అంటుజోడు సవరించికొంటూ -

మీరు వేషంవేస్తారా? అన్నాడు "ఓ" అన్నా అయితే నాతో రండి అన్నాడు - వేషం వేదామనే ఉత్ హంతో వానివెంట పడ్డాను.

అదొక చిన్నగది - ముసాఫర్ల బంగళాలో - ఆ గదిలో చిన్నదీపం వెలుగుతూంది - పెద్దజడా ఆమే నాకు వెనుక తిరిగి కూర్చుంది - అద్దంయెదుట కూర్చొని హారాలో ఏవో అలంకరించుకుంటూంది. ఆమెప్రక్క నొక బడుగు లాటి మనిషి పడుకొని మూలుగుతున్నాడు. "లే! నువ్వు! లేవకతప్పదు-మరెవ్వరూ లేనప్పుడేం చేయను!" అన్నది ఆస్త్రీ-"నేను నిద్ర కాయలేను లేవన"న్నాడతడు- నన్ను తీసుకొనివచ్చిన వ్యక్తి రండిబాబూ వేషం వేయిస్తా నన్నాడు.

అతడు నా మొలకేదో కట్టేడు - తలకేదో కట్టేడు - జబ్బలకు కట్టేడు, మొగానికేదో పూసేడు - తయారయింది- చెక్కద్దంలో నీడ చూచుకోమన్నాడు - తలమీద రెండు వెదురుకొయ్యల అట్టటోపీ పెట్టేడు - చేతులకేవో రెండట్ట ముక్కలు కట్టేడు రెక్కల్లాగు - మొగం పచ్చగాను మూతి ఎఱ్ఱగానూ చేసేడు - "నాకీదిక్కుమాలిన పక్షి వేషం వద్దా"న్నాను "తప్పు బాబూ చదువుకున్న వాళ్లు మీరిలా గంటారా శ్రీ కృష్ణభగవానుని వేషం భామానాటక మాడుతున్నాం కామా? మీది నాయకవేషం" అన్నాడు.

Miss. Apple కు నాయికావేషం దొరికినట్టు నాకు నాయక వేషం దొరికిందని సంతోషించేను.



నేను నమ్మను - మొగ మెందుకలా పాలిపోయింది.

ఏదో గంధకంలాగు వాసనేసింది ఆముద్ద దళంగా పట్టించేరు మొగానికి - ఎంత కడుక్కున్నా వదిలింది కాదు - మొగం ఒరిసిపోయి బిగబట్టినట్టయి పోయింది - దగ్గరా చూడుబావా ?

అయితే కాళ్లెందుకు మెరుగుచేసేయి ?

కాళ్లు చూచుకొని, ఔనుబావా ? తెల్లవార్లూ కాళ్లు వ్రేలవేసికొని ఆ కొయ్యకుర్చీలో కూర్చున్నాను-కదలకూడదన్నారు. రాతిబొమ్మల్లాగు కూర్చున్నాను. వాడెవడో మాధవిగాడట అల్లా టప్పయ్య టోపీ వీడూను తెల్లవాళ్లూ నన్ను వెక్కిరించి బుగ్గలుపొడుస్తూనే ఉన్నాడు - నా ప్రక్కను దివిటీ పొగావేడీకూడా నా ముఖంమీదే ఉన్నాయి - అలాగయినా కదలలేదు నేను - వాళ్లు కదల వద్దంటే ఎలాగు కదలడం - ఆ వేడికీ ఆ పొగకీ ఆబుగ్గ పోట్లకీ నా ముఖం ఇలాగయింది-ఏదీ బావా ! అద్దమియ్యి ముఖం చూచుకుంటాను.

అయితే బావా ! ఏక్షణాఅంటే కదలకుండా కూర్చోవడమా - అని నవ్వేను.

అదేమో ! వాళ్ళలా కోరేరు - అనుభవం ఉండాలని వేషం వేసేను.

బాగానే అనుభవించేవ్రా "చాలదూ బావా ! నేను కృష్ణుని వేషం నటించలేనూ."

నీవు నటించింది కృష్ణపాత్రకాదు.

ఔను బావా !

కాదు.

అయితే మరేమిటి!?

"కాసబియాంకా" పాత్రఅంటే.

మొగం చురికిపోతూన్నా పొగగ్రమ్మి ఊపిరాడకున్నా బుగ్గలు చిల్లులుపడి పోతూన్నా కాళ్లు నెత్తురుదిగి వాచినా కదలకుండా కూర్చున్న నీవు.

"కాసబియాంకా" పాత్ర నటించడానికి తగినవాడవు !

ఆయితే నన్నాఫిల్ముకు పంపుతావా ?

ఆఁ ! సమయంరానీ.


డాంగ్రే గారి బాలామృతము



బలహీనులైన బిడ్డలకు బలపుష్టి నిచ్చున
అన్ని చోట్లా దొరుకుతుంది.



# మా మేనబావ



## శ్రీ పూడిపెద్ది వెంకటరమణయ్య

### V

"బావా! ఏమాటాడినా, నేనే పని చేసినా అది అందరితో చెప్పేస్తావు మీదుమిక్కిలి నేనేమీ యెరుగను వాళ్ళకు కర్ణపిశాచి ఉందంటావు. మా సిరస్తదారు కొడుకు నత్తివాడు మొన్న బజారులో కనబడి "ఓ ఓ ఓవరు కోటు" అన్నాడు - అయిదు మినిట్లకాలం 'ఓ' కారం ఊది." అన్నాడు ముఖం జాలిగా పెట్టి మా బావ.

దానికి నేనేంచేసేదిబావా! వాని కెవరు చెప్పేరో ఆ సంగతి.

ఎవరూ చెప్పడమేమిటి? నువ్వాది పత్రికలో ప్రచురించేవట!

చూచేవా బావా! పత్రికలో ప్రచురించడంవల్ల ఆబాలగోపాలం నీపేరు తెలుస్తుంది. ఓర్వలేనివాళ్ళేమేనా అంటే నువ్వు ఉడుకోకూడదు. మాటకు, నీకు తాసీల్దారు పని అయిందనుకో! అది గజటులో వేస్తారు. నాలాటివాడది చదివి నిన్ను చూచినప్పుడల్లా 'తాసీల్దార్' అంటా డనుకోడానికి ఉడుక్కుంటే ఎలాగు - ఉన్న మాటకీ లేని మాటకీకూడా ఉడుక్కోడమే ఏమో ఏదేనా చెప్పవలసిన మాటఉంటే చెప్పు; విని ఆనందిస్తాను లేకపోతే లేదు - నిజం ఉంటే నిడివిమీద తెలియనే తెలుస్తుంది. కొండెక్కి మెరిసే సూర్యుడ్ని చూపడానికి కొవ్వువత్తి దీపం మక్కరలేదు - పొదలోవిడ్డా పువ్వు పరిమళించి తీరుతుంది. దేవేంద్రుడి కీర్తిదేశ దేశాలంట వ్యాపించి నిలచింది కాదూ? ఒళ్ళల్లా డిపార్టుమెంటు ముద్రలతో సహా? అలాగ నువ్వూ నిలబడితే అప్పుడే తెలుస్తుంది. ఏలా నీకంత అనుమానం ఉంటే నాతో చెప్పకు.

"కోపం వచ్చిందేమిటి బావా నీకు?"

అబ్బే నాకు కోపంఎందుకూ నీమీద - ఏదో అనుకొని నిన్నడిగేను - నువ్వు చెప్పనన్నావు - సరిపోయింది - దానికింతకోపం ఎందుకూ? ఎవరిమీద?

"అయితే బావా! చెప్తానుగాని ఇంకెవరికీ యీ సంగతి చెప్పవుగదా?"

అదేమోసుమా! నాకు నోట్లోనూ గింజ నానదని నువ్వే అన్నావు - ఎవరితో నేనా చెప్తానేమో.

అదేమిటి బావా! అలాగంటావు?

మరెలాగను మన్నావు.

ఎవరితో చెప్పకు.

ఏమో మాటవరుసకు ఒకరిద్దరితో అంటానేమో.

ఒకరిద్దరయితే బాధలేదు ఊళ్ళవెంట ప్రచురించకుండా ఉంటే చాలు.

వాళ్లు ప్రచురిస్తే?

వాళ్ళ కిదేపనా యేమిటి? ఇంతకీ బావా! నీతో ఆసంగతి చెబదామని అనుకుంటున్నాను. నేనెప్పుడూ

ఇలాంటి వెరుగను" అని బాబాకరంగా నా మొగం తేరి చూచేడు.

గ్రోంచి కట్టుమీసం, దిద్దిన కనుబొమలూ, తీర్చి దువ్విన స్కూ(ఫ్)' క్రాపింగూ, లోపలనుండి బనియను అల్లిక కనబడే ప్రక్క బొత్తాయీల పలుచనిలాల్చీ - సేలం ఖండ్వా గూడారూ కళ్ళకు సురమా మాబావా సరిక్రొత్తగా నిలబడ్డాడు నా యెదుట.

అంతసేపూ వానితీర్పే చూస్తున్నాను - అలాగెందుకు మారేడో నాకు బోధపడలేదు. ఏంబోధ పడుతుంది? ప్రొద్దున్న పోతాను కచేరికి సాయంతనం ఇంటికి వస్తాను - ఈలోగా వానిదే రాజ్యం - ఏంచేస్తాడో ఎన్ని తమాషాలు జరిగిస్తాడో.

"అయితే బావా! కోపంపడకూ! ఉన్నదంతా నీతో చెప్తాను. తరువాత నువ్వెలా చెబితే అలా చేస్తాను - నా కిలాంటి దేమీ తెలీవు"

ఏమిటో నాకుమాత్రం ఇలాంటివి తెలిసేడిసే యేమిటి? చెప్పచూదాం - ఒక తెలివైన బ్రకంటె రెండు తెలివి తక్కువ బ్రలు నయం - చెప్పు ఏమిటి కథ? మజాగా మన్మథుడిలాగు తయారయినావు - అంతా అప్‌టుడేటుగెటప్పు - అద్భుతంగా కనబడుతున్నావు.

నిజమే బావా? వెటకారమా? ఏమో ఏదీతెలీదు - అన్ని మాటలూ ఒక్కలాగే ఆడుతావు అంతపాటి నాకు తెలుస్తుందీ?

గోడనున్న అద్దంవైపు తిరిగేడు నిలువు నాతనినీడ చూచుకున్నాడు - సగర్వంగా రెప్పలల్లార్చేడు - సవిలాసంగా క్రీగంట నన్ను చూచేడు - ఆలోచన నటించేడు - పెదవులు తడుపుకొంటూ తిరిగివచ్చి నా ప్రక్కను కుర్చీలో కూర్చున్నాడు.

"బావా! నా కిరవై ఆరు వెళ్ళి ఇరవైయేడో యేడు వచ్చింది. మరి నాకు పెళ్ళికాదన్న మాటేనా? ఇంతకీ నాకేంచూచి పిల్లనిస్తారు? ఎవరైనాను? నేనిలా బ్రహ్మచారిగా ఉండవలసిందేను - మరి నా త్రోవేదో నేను చూచుకో వలసిందేనా?

"మరేం చెయ్యడంబావా?" అలాగని నేను తేనిపోని పోకిరీ తిరుగులు తిరిగి శరీరం చెడుపుకోనుగాని సిరిరా మోకాలొడ్డమంటావా?

ఎంతమాటన్నావు? అదృష్టమున్నది అలాగే తనంతట తానే అనుకోకుండా అప్రయత్నంగా చేపడుతుంది-ఏమిటి కథ? రంభగాని దేవేంద్రుడితో దెబ్బలాడి ఈ ఊరు వచ్చిందా ఏమిటి? లేక ఊర్వసి ఉత్తరం వ్రాసిందా?

వెటకారం కాదుబావా! వాస్తవంగా జరిగిందంతా చెబతాను - తరువాత దాని, నిజానిజాలు నీకే బోధపడతాయి.

అయితే ఆకథ చెప్పు.

గద్గదిక సవరించుకొని మనస్సులో 'శుక్లాం బరధరం విష్ణు' మొదలయిన శ్లోకాలేవో చదువుకున్నాడు కాబోలు - కొన్ని నిమిషాలాగి మొదలెట్టేడు.

"నట్టింటి తూరుపువేపు కిటికీ తెరచేను - అదెప్పుడూ మూసే ఉంటుంది. చెడపట్టిందేమో దులుపుదామని బాహాటంగా తెరచి కమ్మిలూ అవీ మూచి అనుకోకుండా ఆవలకు చూచేను"

[illegible] మేలమాడిందా యేమిటి కిటికీ ఆవలనుండి.

కథతేరా చెప్పనీబావా? అంతలో హాస్యమేమిటి?

చెప్పు! చెప్పు! ఊరికే అన్నాను. పొరుగింటి ప్రహారీ గోడఉంది మనకిటికీకి చేరువగా?

దానిమీద తిలోత్తమ బొమ్మవ్రాసి ఉందా?

అలాగడ్డుతూ ఉంటే నేను చెప్పలేను బావా?

అయితే చెప్పు - మరి అడ్డుప్రశ్నలు వేయను - కానీ ఆ గోడకు బారెడు దూరంలో నుయ్యిఉంది.

"ఆఁహాఁ"

"దాని దగ్గర నిలబడి నీళ్ళుతోడడం నటిస్తూంది - ఒక యువతి - చిరుతప్రాయంగా - తెల్లని [illegible] మొగం - సంసారపక్షంగా ముస్తాబు నూతిదగ్గర నిలబడి నేను నిలబడ్డ కిటికీవైపే ఓరగాచూస్తూ నీళ్లుతోడడం నటిస్తూంది పదేసి నిమిషాలకో బారచొప్పున [illegible]లాగుతూ నావైపే వింతగా చూచి తల యెగురవైచింది"

“అదెందు కెగురవైచిందో” “అయ్యో! నమ్మవు
'దా! ఒకసారా? రెండుసార్లా? ఉండి ఉండి అలా
'ల యెగుపున నన్ను పలుకరిస్తూనే ఉంది”



అయితే నువ్వేం చేసేవు?

(జాలిగా) నాకేం చెయ్యాడమో తెలిసింది కాదు.

చిన్న మందహాసమేనా చేసేవు కావా?

లేదుబావా! నాకు గుండె దడదడా కొట్టుకొని ఒళ్ళంతా ఏదో ప్రాకినట్టనిపించి తాత్కాలికంగా మతిపోయినట్టు ప్రాన్పడి నిలబడ్డాను, అలాగే బొమ్మలాగు ఆమె రెల్లులాగు అల్లలలాడి - నూతి[illegible]వైకి ద్వి తల బాహాటంగా నాదిక్కున కత్తి నన్ను రెండు మూడు నిమిషాలు నిదానించి చూచింది. నేను రెప్పవాల్పకుండా ఆమెముఖం నిదానించేను.

బావా! నువ్వు చీకటిలోకున్నావు ఆమె వెలుగులో ఉంది. నీకామె కనబడ్డట్టు ఆమెకు నీవు కనబడదే? కనబడకపోతే అంతసేపు నాకేసెందుకు చూచింది బావా!

నీ వక్కడున్నట్టామె గుర్తించిందో లేదో.

గుడ్డా యేమిటిబావా? నీ వక్కడనున్నట్టు ఆమెకు తెలుపడానికి సకిలించేవు కావూ!

అలా చేదా మనిపించింది గాని ఆమె ఊహ ఏమిటో తెలుసుకోందే నేను వెలితిపడిపోద మెందుకని అలా చూస్తూ నిలబడ్డాను.

అయితే ఆ చూపులముడి యెలా విడ్డాది కొసకి?

“ఔనా కాదా! నిజంగా నన్ను ప్రేమించే చూస్తూందా! అనుకుంటున్నాను. నాలో అదో విధమయిన విలాసం రేగింది నా కోడలు ఎడకింది. కిటికీ ఊచలుదాటి ప్రహారీ గోడదాటి సీతాకోక చిలుకలాగు ఆ మొగంయెదుట ఎగురాలనిపించింది- అదేదో వీధిలో తేలిపోతూన్నట్టనిపించింది.

“అబ్బో కవిత్వం! భావకవిత్వం సనక్కా దెబ్బన తిరగబడ్డావా?”

“లేదుబావా!” అంతతెలివి తక్కువవాణ్ణి కాను బావా! అదేమిటలా తగుల్కొంటున్నావు? ఇదంతా హాస్యంలాగుంది నీకు - నాకుపీక బిగుసుకుపోతూంది - ఆమాత్రమేనా నీకు జాలిలేకుండా నన్నేకి, బొమ్మనికడితే నీతో ఎందుకూ చెప్పడం ఏ సంగతయినాను? ఇందులో నీ సలహాకోసం ఇదంతా చెబుతున్నాను.

సలహాకి మంచి సరనుణ్ణే ఎంచుకున్నావు - కాని - అసలేమిటో చెప్పందే సలహా దేనికి.

ఆమె అలాచూచి చూచి ఏం చేసిందనుకున్నావు బావా? “చేదలో పేడనీళ్లు చిక్కగా కలిపి కిటికీ మీనికి విసిరింది కాదూ!”

అలాగయితే నీతో చెప్తానా? మాటాడకుండా కిటికీ తలుపు వేసేసి ఊరుకుందును.

అయితే ఏం మాటాడేవు? ఆమె ముగ మెండలో కత్తింది - మూతి ఓరచేసి వెంకటనంగా నవ్వింది.

ఏమంటే? నీ రొట్టె నేతిలో పడ్డాదన్న మాట.

అంతటితో ఊరుకోలేదామె.

'ఆఁ?'

కను గిలిపింది బావా? (ఆశ్చర్యం ఆనందం కలిపి కన్నులలో వెలిగించేడు)

ఎండ చూడలేక కనులలా కదలించిందేమో. ఎండ చూడలేకపోతే ఒక్క కన్నే అన్నిసార్లు గీటుతారా? పదిసార్లయినా అలా కనుగీటి ఉంటుంది.

నీవు ప్రతిగా కనుగీటేవు కావూ?

నాకేం తోచింది కాదు బావా ఆమె అంత ఉబలాటం చూపినప్పుడు నేనేం మాటాడకపోతే నన్ను విరసుడను కుంటుంది కాబోలని భయపడుతున్నాను.

అయిందా యేమిటి కథ?

ఆమె చిన్నగిన్నెతో నీళ్లుపట్టుకొని నడువలేక నడువలేక అడుగులు తడబడవేస్తూ అరగంటసేపు నడిచింది ఇంట్లోకి.

సరే మరి.

ఇప్పుడేం చెయ్యడం అని ఆలోచన. నన్ను మీ యిరువురి నడుమా దూతకార్యం నడపమంటావేమిటి?

అదేమిటది తప్పుమాట లాడకు బావా! నీతో చెప్ప కుండా నేనే పనీ చేయనుకదూ అందుకోసం చెప్పేను... లవ్ లెటర్ వ్రాద్దామనుకున్నాను - వ్రాయ తెలీదు. సరే అందుకు తగిన వేషం వేసి ఆమెను దగ్గరగా ఆకర్షిద్దామని ఈ వేషం వేసేను - అంతవరకు సాహసించి హృదయం ప్రకటించిన వనిత ఆ యింతగోడా ఎంతలో దాటి వస్తుంది. నీవు కచేరీకి వెళ్లేక ఈ ప్రయత్నం చేదామను కున్నాను. ఇంతకూ కష్టసుఖాలెరిగి నామీద జాలిపడుతూ ఉంటావు గనుక నీతో చెప్పందే ఏమీ చేయడ మిష్టంలేక చెప్పేను. ఇటు పయిని నీదయ - ఏం సలహా యిస్తావో!

సలహాకేం, ఇస్తానుగాని బావా, నీవుచెప్పిన పిల్లతో ఒక చిక్కుందోయ్!

చిక్కేమీ లేదు - ఆమె సిద్ధంగానే ఉంది. కథంతా విని ఇంకా అనుమానిస్తా వేమిటి?

తూర్పు పొరుగువాళ్ళ ఇంట్లో పిల్లమాటేనా నువ్వు చెప్పింది?

ఔను బావా! సళాకులాగు సన్నంగా ఉంటుంది - ఆమె.

అయితే ఆమెమాటే నేను చెబుతున్నాను. ఆమెతోనే ఒక చిక్కుంది. ఆమెను మొనిమిటి వదిలేశాడు.

అయితే మరీ మంచిది.

ఇంట్లో తండ్రికి ఆమే దక్షత - తల్లిలేదు - తండ్రి ముసలివాడు - కనులు బాగా కానరావు.

. ఇంక అన్నీ అనుకూలంగానే ఉన్నాయి. నన్ను స్వయంగా వెళ్ళమన్నా వేమిటి వాళ్ళింటికి.

చెప్పినదంతా విను మరి.

చెప్పు.

ఆమే యింట్లో పనిపాటులు చేసుకోవాలి.

అయితేనేం.

ఏమీ లేదు. ఆమెను మగడెందుకు వదిలేశాడో నీకు తెలుసునా?

ఎందుకు?

ఆమెకు పక్షవాతంవచ్చి కాలూ చెయ్యీ పడిపోయి నాయి - మూతి మూల ఎగసిపోయింది - కుడికన్ను ఆమె కెప్పుడూ ఎగురుతూ ఉంటుంది - శరీరం స్వాధీనంలేక నీళ్ళంతసేపు తోడి ఇంట్లోకంతసేపు నడిచింది.

బావ తెల్లబోయేడు. సిగ్గుపడి చిన్నపుచ్చుకొని ముడుచుకొనిపోయి పెద్దనేరం చేసినట్లు నిలబడి పోయాడు.

"ఇప్పుడన్నీ తెలిసేంలే బావా?" అని నావేపు ప్రార్థనార్థకంగా చూచి కన్నీరు నించేడు.

ఏడుస్తావేం - పొరపాటు పడ్డావు "ప్రమాదో ధీయతామపి' పోనీలే చిన్నపుచ్చుకోకు - నేనే ఎక్కడేనా ఈడొచ్చిన పిల్లను చూచి నీకు పెళ్ళి చేస్తానులే! అన్నాను.

సర్దుకొన్నాడు - ధైర్యపడ్డాడు మా బావ.

"బావా అయిందేదో అయింది ఈ ఊసెవరితోటీ అనకూ" అన్నాడు.

ఒకరిద్దరితో అనడానికి నాకు వరమిచ్చేవు.

ఎవరా యిద్దరూను?

"అడిగినవాడొకడు అడుగనివాడొకడూను"